సంపుటి: 1 | సంచిక: 200 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శనివారం, 18 ఫిబ్రవరి 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

ఇళ్ల నిర్మాణాల్లో లోపాలు ఉండకూడదు

లే అవుట్లలో మౌలిక పదుపాయాల ఏర్పాటు

గృహ నిర్మాణ శాఖపై సమీక్షలో సీఎం జగన్ ఆదేశాలు

పేదవాడి సొంతింటి కలను వెంటనే పూర్తి చేయాలి

అమరావతి ఫిబ్రవరి 17(యదార్థవాది) పేదవాడి సొంతింటి కలను సత్వరం పూర్తి చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. అన్ని వసతులతో వారికి ఇళ్లు నిర్మించాలన్నారు. గృహ నిర్మాణ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష చేపట్టారు. ఇళ్ల నిర్మాణం, టిడ్కో ఇళ్లపై ఆయన సమీక్షించారు.ఈ సమావేశంలో మంత్రులు జోగి రమేష్, ఆదిమూలపు సురేష్, ఏపీ స్టేట్ హౌసింగ్ బోర్డుకార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ దవులూరి దొరబాబు, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, సీఎస్ డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, గఅహ నిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజరు జైన్, ఆర్థిక శాఖ కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, గృహ నిర్మాణశాఖ ప్రత్యేక

మిగతా 2లో..

రౌడీ సర్కార్‌కు కౌంట్‌డౌన్

- పోలీసులు రోడ్డుపై బైఠాయించి కాన్వాయ్‌ను ఆపేశారు
- చంద్రబాబు పర్యటనలో ఉద్రిక్తత
- కాన్వాయ్ దిగి కాలినడకన అనపర్తికి చేరుకున్న బాబు

రాజమండ్రి,ఫిబ్రవరి17 (యదార్థవాది) టీడీపీ అధినేత చంద్రబాబు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో ఆందోళన నెలకొంది. బలభద్రపురంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. టీడీపీ అధినేత చంద్రబాబు కాన్వాయ్‌ని పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు పోలీసులు, పారామిలిటరీ బలగాలను ప్రభుత్వం మోహరించింది. రోడ్డుకు అడ్డంగా పోలీసులు కూర్చున్నారు. దీంతో ఆగ్రహించిన అయితే చంద్రబాబు కారు దిగి కాలినడకన అనపర్తి బయలుదేరారు. చంద్రబాబు పర్యటనను అడ్డుకునేందుకు పోలీసులు రోడ్డుపై లారీలు, బస్సులు, వ్యాన్లను రోడ్డుపై నిలిపివేశారు. దీంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై ఉన్న వాహనాలు తీస్తారా లేదా అని చంద్రబాబు పోలీసులకు అల్టిమేటం జారీ చేశారు. అయినా పోలీసులు ఏమాత్రం స్పందించలేదు. ఈ పరిణామాలను చూసిన ఆయన ఎన్నడూ లేనంతగా తీవ్రమైన ఆగ్రహానికి గురయ్యారు. అనపర్తిలో చంద్రబాబు పర్యటనపై ఉన్నట్టుండి పోలీసులు అంక్షలు విధించారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ కార్యకర్తలు ముందుగా నిర్ణయించుకున్నట్లు.. బలభద్రపురంలో రోడ్ షో నిర్వహించాలని ప్రయత్నించారు. దీంతో

మిగతా 2లో..

సమాధానం చెప్పలేక.. ఎదురుదాడి

కేంద్రమంత్రులవి పచ్చి అబద్ధాలు

ఒకేలా అబద్ధాలు చెప్పడంలో మంత్రులకు శిక్షణ ఇవ్వాలని మోడీకి కేటీఆర్ విజ్ఞప్తి

ఆర్థికమంత్రి నిర్మల వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపాటు

హైదరాబాద్,ఫిబ్రవరి17 (యదార్థవాది) దేశ ఆర్థిక పరిస్థితిపైన, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలపై ఆ సెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి కేసీఆర్ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డీడీ డైలాగ్ పేరుతో విమర్శలు చేయడంపై మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. గురువారం దూరదర్శన్ నిర్వహించిన కార్యక్రమంలో నోటికొచ్చిన విమర్శలు చేయడంపై కేటీర్ ట్విటర్ వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణకు మెడికల్ కాలేజీల మంజూరు విషయంలో కేంద్ర మంత్రులు ఒకరికి మించి ఒకరు అబద్ధాలు మాట్లాడారని, పైగా ఒకే అబద్ధాన్ని ముగ్గురూ ఒక్కోలా చెప్పారని మండిపడ్డారు. 'మోదీజీ.. కనీసం మీ మంత్రులందరికి ఒక అబద్ధాన్ని ఒకేలా చెప్పేలా ట్రెయినింగ్ ఇవ్వండి' అంటూ వ్యంగ్యంగా కేటీఆర్ ట్వీట్ చేశారు. కేంద్ర మంత్రులు పచ్చి అబద్ధాలు మాట్లాడటం దారుణమని, ముగ్గురు కేంద్ర మంత్రులు పరస్పర విరుద్ధ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. తెలంగాణకు తొమ్మిది మెడికల్ కాలేజీలు మంజూరైనట్టు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెబుతున్నారని, మరో మంత్రి మన్సుక్ మాండవీయ మెడికల్ కాలేజీల కోసం తెలంగాణ నుంచి ఒక్క ప్రతిపాదన కూడా రాలేదంటున్నారని,

మిగతా 2లో..

సిరియాలో మరోసారి

భూకంపం

41 వేలు దాటిన మృతుల సంఖ్య

న్యూఢల్లీ,ఫిబ్రవరి17 (యదార్థవాది) పదిరోజుల క్రితం ప్రకృతి సృష్టించిన తీవ్ర నష్టం నుంచి ఇంకా కోలుకోని సిరియాలో మరోసారి

మిగతా 2లో..

కృష్ణా నీటి వినియోగాన్ని

తేల్చండి

త్రిసభ్య కమిటీలో తెలంగాణ ఇఎన్‌సి వినతి

దరాబాద్,ఫిబ్రవరి17 (యదార్థవాది) కృష్ణానది యాజమాన్య బోర్డుకు చెందిన త్రిసభ్య కమిటీ సమావేశం ముగిసింది. ప్రస్తుత ఏడాది కృష్ణా నీటి వినియోగం

మిగతా 2లో..

'సీల్డ్ కవర్ కమిటీ'కి సుప్రీం నో

కమిటీని తామే నిర్ణయిస్తామన్న చీఫ్ జస్టిస్.. అదానీ వ్యవహారంలో కేంద్రానికి సుప్రీం షాక్



న్యూఢల్లీ,ఫిబ్రవరి17 (యదార్థవాది) హిండెన్‌బర్గ్ అదానీ వ్యవహారంలో కేంద్రానికి సుప్రీంకోర్టు షాకిచ్చింది. కేంద్రం సూచించిన నిపుణుల కమిటీని సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. సీల్డ్ కవర్‌లో పేర్లు అందజేయడాన్ని తప్పుబట్టిన న్యాయస్థానం ఈ అంశంలో పూర్తి పారదర్శకత కోరుకుంటున్నట్లు చెప్పింది. ఒకవేళ సీల్డ్ కవర్‌ను కోర్టు అంగీకరిస్తే ప్రభుత్వం నియమించిన కమిటీకి ఓకే చెప్పినట్లు అవుతుందని చీఫ్ జస్టిస్ డీనై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. తాము అలా జరగాలని కోరుకోవడం లేదన్న ఆయన.. అదానీ ఇష్యూలో తామే కమిటీ వేస్తామని స్పష్టం చేశారు. కమిటీలో సభ్యులుగా ఎవరుండాలో జడ్జీలే ఫైనల్ చేస్తారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు చెప్పారు. మరోవైపు సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో కాకుండా రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేస్తామని సీజే ధర్మాసనం ప్రకటించింది.హిండెన్ బర్గ్ నివేదికతో అదానీ స్టాక్ పతనం అనంతరం ఇన్వెస్టర్ల సంపదను రక్షించేందుకు పటిష్ట యంత్రాంగం అవసరమని సుప్రీంకోర్టు సూచించింది. దీనికి సంబంధించి జడ్జి నేతృత్వంలో ఎక్స్ పర్ట్ కమిటీ సభ్యుల పేర్లు సూచించాలని గతవారం కోర్టు కేంద్రానికి చెప్పింది. ఈ క్రమంలోనే సెబీని మరింత పటిష్టం చేసేందుకు ప్యానెల్ ఏర్పాటుకు కేంద్రం రెడీ అయింది. అయితే కమిటీ ప్రతిపాదనలను సీల్డ్ కవర్‌లో అందించడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ధర్మాసనం సొంతంగా ప్యానెల్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది.

ఖలిస్థాన్ టైగర్స్, గజ్నవీ ఫోర్స్ లపై

కేంద్ర ప్రభుత్వం నిషేధం

2లో..

- ఉగ్ర సంస్థలపై కేంద్రం ఉక్కుపాదం
- పాక్ ప్రేరేపిత సంస్థల వ్యక్తులతో ఏర్పాటైన జమ్మూకశ్మీర్ గజ్నవీ ఫోర్స్
- స్వతంత్ర పంజాబ్ కావాలంటున్న ఖలిస్థాన్ టైగర్స్

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులకు

సుప్రీం గ్రీన్ సిగ్నల్

న్యూ ఢిల్లీ ఫిబ్రవరి17 (యదార్థవాది) పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు కొనసాగించేందుకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 7.15 టీఎంసీల వరకు పనులు కొనసాగించుకునేందుకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రతివాదులు అందరికీ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ ఆగస్టులో చేపట్టనున్నట్లు ధర్మాసనం తెలిపింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో 7.15 టీఎంసీల

మిగతా 2లో..

ఉందని, 46 కిలోమీటర్ల లోతులో భూ ప్రకంపణలు చోటుచేసుకున్నాయని చెప్పింది.ఈనెల 6న టర్కీ, సిరియాలో భారీ భూకంపం సంభవించిన నాటి నుంచి నేటి వరకు మృతుల సంఖ్య 41 వేలు దాటిందని అంచనా వేశారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రకృతి ప్రకోపానికి ఇప్పటివరకు 41 వేల 732 మంది మరణించారు. ఇందులో టర్కీలోనే 38,044 మంది ఉండగా, సిరియాలో 3688 మంది ఉన్నారు. అయితే సిరియా ప్రధాన భూభాగంలో 1414 మంది మంది మరణించారని, మరో 2357 మంది గాయపడ్డారని ఆ దేశ ఆరోగ్యశాఖ వెల్లడిరచింది.

ఐపీఎల్ ముహూర్తం ఫిక్స్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 (యదార్థవాది) : క్రికెట్ ప్రేమికులను ఉర్రూతలూగించేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) తాజా సీజన్ వస్తోంది. మార్చి 31 నుంచి ఐపీఎల్ పోటీలు జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ మే 28న నిర్వహించనున్నారు. ఈ మేరకు బీసీసీఐ ఐపీఎల్-16 షెడ్యూల్ విడుదల చేసింది. 16వ సీజన్ తొలిమ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ తలపడనున్నాయి. లీగ్ దశలో మొత్తం 52 రోజుల పాటు 70 మ్యాచ్ లు జరుగుతాయి. 12 వేదికల్లో ఈ మ్యాచ్ లు నిర్వహించనున్నారు. ప్లే ఆఫ్ మ్యాచ్ ల షెడ్యూల్ ను త్వరలోనే విడుదల చేస్తారు. కరోనా సంక్షోభం కారణంగా గత సీజన్ లో కొన్ని నగరాల్లోనే మ్యాచ్ లు నిర్వహించడం తెలిసిందే. కరోనా వ్యాప్తి తగ్గిపోవడంతో ఈసారి మునుపటి తరహాలోనే ఇంటా, బయట విధానంలో మ్యాచ్ లు నిర్వహించనున్నారు. దాంతో ఆయా జట్లు సొంతగడ్డ ప్రయోజనాన్ని పొందే వీలుంటుంది.

ఖలిస్థాన్ టైగర్స్, గజ్నవీ ఫోర్స్ లపై
కేంద్ర ప్రభుత్వం నిషేధం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(యదార్థవాది) : మన దేశానికి వ్యతిరేకంగా పని చేస్తూ, మన దేశ సార్వభౌమత్వానికి వ్యతిరేకంగా కార్యకలాపాలను కొనసాగిస్తున్న ఉగ్ర సంస్థలపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. ఉగ్రవాద నిరోధక చట్టం కింద జమ్మూకశ్మీర్ గజ్నవీ ఫోర్స్, ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్ లను నిషేధిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్ వంటి పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థల వ్యక్తులతో జమ్మూకశ్మీర్ గజ్నవీ ఫోర్స్ ఏర్పాటైన విషయం గమనార్హం. పంజాబ్ ను ప్రత్యేక దేశంగా విడగొట్టాలంటూ దేశ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్న సంస్థ ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్. ఈ రెండింటినీ ఉగ్రవాద సంస్థలుగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం వాటిపై నిషేధం విధించింది. అంతేకాదు పంజాబ్ కు చెందిన హర్విందర్ సింగన్ సంధు అలియాస్ రిండా ను ఉగ్రవాదిగా ప్రకటిస్తూ కేంద్ర హోం శాఖ ఉత్తర్వులను జారీ చేసింది. రిండాకు పాకిస్థాన్ లోని లాహోర్ లోని నిషేధిత ఖలిస్థానీ గ్రూప్ బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ తో సంబంధాలు ఉన్నాయని తెలిపింది.

రౌడీ సర్కార్‌కు కౌంట్‌డౌన్

మొదటిపేజీ తరువాయి..
పోలీసులు అక్కడికి భారీగా చేరుకున్నారు. బలభద్రపురంలో టీడీపీ కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. పోలీస్ కానిస్టేబుళ్లు రోడ్డు పై బైఠాయించి కాన్వాయ్‌ను ఆపివేశారు. దీంతో టీడీపీ కార్యకర్తలు ఆందోళన చేస్తున్నారు. పోలీసులు ఇలా చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల ఆంక్షలను లెక్కచేయకుండా కార్యకర్తలు బారీకేడ్లను తోసుకుని బలభద్రపురానికి భారీగా వచ్చారు. ఈ క్రమంలో పోలీసులు, టీడీపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. పోలీసులు కూడా భారీగా మోహరించడంతో అనపర్తిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇది పోలీసుల రాజ్యం కూడా కాదు రౌడీరాజ్యమన్నారు. సహాయ నిరాకరణ చేస్తోన్న ప్రతి పోలీసునూ గుర్తుపెట్టుకుంటామని హెచ్చరించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ అంతానికి ఇది ప్రజాతిరుగుబాటని హెచ్చరించారు. ఈ సైకో జగన్‌రెడ్డిని ఎవరూ కాపాడలేరన్నారు. పోలీసులు దారి ఇవ్వకపోతే ముందుకే దూసుకెళ్తామని ప్రకటించారు. ఎంతమందిపై కేసులు పెడతారో చూస్తామని, తమ కార్యకర్తలు ముందుకొస్తే పోలీస్ స్టేషన్లే పట్టవని చెప్పారు. రౌడీరాజ్యం అంతం చేసేందుకు ఇదే కౌంట్‌డౌన్ అని చంద్రబాబు అల్టిమేటం జారీ చేశారు.

కృష్ణా నీటి వినియోగాన్ని తేల్చండి

మొదటిపేజీ తరువాయి..
లెక్కలు తేల్చాలని ఈ సమావేశంలో కృష్ణా బోర్డును తెలంగాణ ఈఎన్‌సీ కోరింది. ఈ ఏడాది ఇప్పటికే ఏపీ తన వాటాకు మించి కృష్ణా నీటిని వాడుకుందని ఫిర్యాదు చేసింది. నీటి లెక్కల విషయంలో కఠినంగా ఉండాలని బోర్డును కోరింది. తమకు అవకాశం ఉన్న 141 టీఎంసీలు వాడుకుంటామని తెలంగాణ ఈఎన్సీ కృష్ణా బోర్డుకు తెలియజేసింది. కృష్ణా బోర్డు పూర్తిస్థాయి సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేయాలంది. బోర్డుకు కొత్త చైర్మన్ వచ్చినందున పూర్తిస్థాయి సమావేశం పెట్టాలని ఈఎన్సీ మురళీధర్ కోరారు. ఆ సమావేశంలో అన్ని అంశాలపై చర్చిద్దామని సూచించారు. ఈ నేపథ్యంలో మార్చి మొదటి వారంలో మరోమారు త్రిసభ్య కమిటీ సమావేశమయ్యే అవకాశం ఉన్నది.

సమాధానం చెప్పలేక.. ఎదురుదాడి

మొదటిపేజీ తరువాయి..
ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రం కేవలం రెండు ప్రతిపాదనలే వచ్చాయని మాట్లాడుతున్నారని, ఇలా ఒకరికొకరు పొంతన లేకుండా అబద్ధపు వ్యాఖ్యలు చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అందుకే కేంద్ర మంత్రులు అందరూ ఒక అబద్ధాన్ని ఒకేలా చెప్పేందుకు ట్రెయినింగ్ ఇవ్వాలని మంత్రి కేటీఆర్ సూచించారు. అదేవిధంగా తెలంగాణలో ఉనికిలో లేని తొమ్మిది మెడికల్ కాలేజీలు ఉన్నట్టుగా క్రియేట్ చేసిన కిషన్‌రెడ్డిపై కేటీఆర్ మరిన్ని వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. అబద్ధాలు చెప్పిన ముగ్గురు కేంద్రమంత్రుల్లో కిషన్‌రెడ్డి అపర మేధావి అని వ్యాఖ్యానించారు. అంతేగాక హైదారాబాద్‌లో గ్లోబల్ మెడికల్ సెంటర్ ఏర్పాటు గురించి కిషన్‌రెడ్డి చేసిన ప్రకటన ఒట్టి బూటకమని విమర్శించారు.

జనగామలో క్లోరిన్ గ్యాస్ లీక్

పలువురికి అస్వస్థతో ఆస్పత్రిలో చేరిక

జనగామ,ఫిబ్రవరి17 (యదార్థవాది) : జనగామ జిల్లా కేంద్రంలో గ్యాస్ లీక్ కావడం కలకలం రేపింది. గీతా నగర్ కాలనీలో క్లోరిన్ సిలిండర్ లీక్ కావడంతో స్థానిక ప్రజలు అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వారంతా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సబ్ జైలు దగ్గర ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ వద్ద నీళ్లలో కలిపే క్లోరిన్ సిలిండర్ పైప్ గురువారం రాత్రి లీక్ అయింది. గ్యాస్ బయటికి రావడంతో చుట్టుపక్కల 40 మంది అస్వస్థతకు గురయ్యారు. శ్వాస ఆడకపోవడం, విపరీతమైన దగ్గు, వికారం, వాంతులు రావడంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసి అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. సమస్యను పరిష్కరించామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. '10 నుంచి 15 నిమిషాల వ్యవధిలోనే బాధితులు ఆస్పత్రికి వరుస కట్టారు. శ్వాస ఆడటంలేదని, దగ్గు వస్తోందని, వికారంగా ఉందని చెప్పారు' అని ఓ డాక్టర్ వెల్లడిరచారు. వాటర్ ట్యాంకులో ఉన్న క్లోరిన్ గ్యాస్ సిలిండర్ లీక్ కావడం వల్ల ఇలా జరిగింది. పేషెంట్లకు చికిత్స అందిస్తున్నాం. అందరి ఆరోగ్యం నిలకడగానే ఉంది. ఎవరికీ ప్రాణాపాయం లేదు అని వివరించారు.

కార్యదర్శి మహమ్మద్ దివాన్ మైదిన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సొంత ఇల్లు పేదవాడి కల.. వారికి ఇచ్చే ఇళ్ల నిర్మాణంలో లోపం ఉండకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. లే అవుట్లలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసిన తర్వాత వాటి నిర్వహణ విషయంలో గ్రామ, వార్డు సచివాలయాలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఇళ్ల నిర్మాణ కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి నెలాఖరు వరకూ చేసిన ఖర్చు రూ.7630 కోట్లు అని సీఎం జగన్ వివరించారు. ఈ ప్రభుత్వం ఇప్పటివరకూ మొత్తంగా రూ.13,780 కోట్లు కేవలం ఇళ్ల నిర్మాణం కోసమే ఖర్చు చేసిందన్నారు. సుమారుగా 2.75 లక్షల ఇళ్లను పూర్తిచేశామని.. మరో 74 వేల ఇళ్లలో శ్లాబు వేసే పనులు జరుగుతున్నాయని.. అధికారులు సీఎంకు వివరించారు. మరో 79 వేల ఇళ్లు రూఫ్ లెవల్లో ఉన్నాయన్నారు. మార్చి నాటికి పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద చేపట్టిన ఇళ్లలో.. సుమారు 5 లక్షల ఇళ్లు పూర్తిచేసే దిశగా పనులు జరుగుతున్నాయని అధికారులు చెప్పారు. 'టిడ్కో ఇళ్ల కోసం గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన ఖర్చు రూ.8015 కోట్లు అయితే.. ఈ ప్రభుత్వం చేసిన ఖర్చు, పేదలకు కల్పించిన ప్రయోజనాలు విలువ చూస్తే మొత్తంగా రూ.20,745 కోట్లు. టిడ్కో ఇళ్ల నిర్మాణ ఖర్చుకింద, మౌలిక సదుపాయాల కోసం.. ఈ మూడున్నర సంవత్సరాల్లోనే రూ.8,734 కోట్లు ఖర్చు చేశాం. దీంతోపాటు 300 అడుగుల ఇళ్లను ఉచితంగా ఇవ్వడం వల్ల దాదాపు వివరించారు. లబ్దిదారులు తమ వంతుగా చెల్లించాల్సిన డబ్బును పూర్తిగా మాఫీ చేయడమే కాకుండా.. బ్యాంకుల నుంచి అప్పు తీసుకోవాల్సిన అవసరం లేకుండా.. నెలా నెలా వాయిదాలు కట్టాల్సిన పనిలేకుండా పూర్తి ఉచితంగా ఆ ఇళ్లను అందిస్తున్నాం. మిగిలిన వారికీ ఊరట కల్పించే చర్యల్లో భాగంగా 365, 430 చదరపు అడుగులు ఇళ్లకు లబ్దిదారులకు తమ వంతుగా చెల్లించాల్సిన డబ్బులో కల్పించిన సబ్సిడీ కారణంగా రూ. 482 కోట్ల మేర లబ్దిజరిగింది. ప్రభుత్వం ఆ భారాన్ని కూడా తీసుకుంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలను తొలగించి ఉచితంగా ఇళ్లు రిజిస్ట్రేషన్ చేయించడం ద్వారా.. మరో రూ.1200 కోట్ల భారాన్ని ప్రభుత్వం తీసుకుంది' అని జగన్ స్పష్టం చేశారు.ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి నాణ్యతా లోపం లేకుండా చూడాలంటూ ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో.. తాము తీసుకున్న చర్యలను అధికారులు వివరించారు. స్టేజ్ కన్వెర్షన్ బాగా జరిగిందని అధికారులు జగన్‌కు వివరించారు. ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతను పరీక్షించేందుకు మొత్తంగా 36 ల్యాబులు ఏర్పాటు చేశామని వెల్లడిరచారు. ఇళ్ల నిర్మాణంలో ఉపయోగించే మెటల్ నాణ్యతపై 285 పరీక్షలు, సిమెంటుపైన 34 పరీక్షలు, స్టీలుపై 84 పరీక్షలు, ఇటుకలపైన 95 టెస్టులు.. ఇలా పలురకాల పరీక్షలు నిర్వహించామని ముఖ్యమంత్రికి చెప్పారు. ఎక్కడ లోపం వచ్చినా.. వెంటనే గుర్తించి.. నాణ్యతను పెంచుకునేందుకు ల్యాబులు ఉపయోగపడుతున్నాయని వివరించారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు
పనులకు సుప్రీం గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..
వరకు పనులు కొనసాగించుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతిచ్చింది. పర్యావరణ అనుమతులు 7.15 టీఎంసీల ఉపయోగించుకోవటానికి సర్వోన్నత న్యాయస్థానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అయితే తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించుకు కోవాలని స్పష్టం చేసింది. ప్రజలు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొకుండా ఇబ్బందులకు గురికాకూడదన్న ఉద్దేశ్యంతో ఈ అవకాశం కల్పిస్తున్నట్లు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం తీర్పును వెలువరించింది. ఈ కేసులో మెరిట్స్ ఆధారంగానే తగిన నిర్ణయాలు ఉంటాయని ధర్మాసనం సూచించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించారని జాతీయ హరిత ట్రైబ్యునల్ విధించిన రూ. 500 కోట్ల జరిమానాపై మాత్రం అత్యున్నత న్యాయస్థానంలోని ధర్మాసనం స్టే విధించింది.అయితే పాలమూరు-రంగారెడ్డిపై ఎన్జీటి జరిమానా విధిస్తూ.. ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు నేడు విచారణ జరిపించింది. తాజాగా ప్రజల తాగునీటి అవసరాలకు అవసరమయ్యే విధంగా 7.15 టీఎంసీల నీటి వరకు మాత్రమే పనులకు అనుమతిని ఇచ్చింది. ఈ కేసులో ఉన్న ప్రతివాదులందరికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఆరు వారాల్లో ప్రతివాదులు అంతా.. కౌంటర్ అఫిడవిట్‌లు దాఖలు చేయాలని, ఆ తర్వాత ఆరు వారాల్లో వాటికి సమాధానంగా రిజాయిండర్‌లు దాఖలు చేయాలని పిటిషనర్‌ను ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణ ఆగస్టులో చేపట్టనున్నట్లు తెలిపింది.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో అవినీతి జరిగిందని మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి గత నెలలో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషనర్ వాదనలను వినాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. అప్పుడు జస్టిస్ అబ్దుల్ నజీర్, జస్టిస్ హిమాకోహ్లితో కూడిన ద్విసభ్య ధర్మాసనం తీర్పును రెండు వారాలకు వాయిదా వేసింది. ఇంకా ఆ తీర్పు కాకముందనే తాజాగా సుప్రీంకోర్టు పాలమూరు- రంగారెడ్డికి అనుమతులు ఇచ్చింది.

ఎర్రబెల్లి నోరు అదుపులో పెట్టుకో

ఏదీ కనుసైగ చేసి చూపు శంకర్ నాయక్
బిఆర్ఎస్ నేతల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు
మండిపడ్డ వైఎస్ షర్మిల

మహబూబాబాద్,ఫిబ్రవరి17 (యదార్థవాది) : బిఆర్ఎస్ నాయకులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఎమ్మెల్యే శంకర్ నాయక్‌లపై వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఎర్రబెల్లి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని.. ఆడవాళ్లయితే మనుషులు కాదా? అన్యాయాలపై మాట్లాడకూడదా అని ప్రశ్నించారు. ఎర్రబెల్లిపై తాము చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నామన్నారు. దమ్ముంటే పబ్లిక్ ఫోరమ్ పెట్టాలని ఎర్రబెల్లికి సవాల్ విసిరారు. ఎర్రబెల్లి సుద్దపూస అయితే ప్రజల మధ్య నిరూపించుకోవాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో మాట్లాడిన షర్మిల ఎర్రబెల్లిపై మాటల తూటాలు పేల్చారు. ' పక్క నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు ఉన్నాడు. ఆయన భూ ఆక్రమణల గురించి మాట్లాడితే.. ఆడదానివి అలా మాట్లాడకూడదని అంటున్నాడు. ఆడవాళ్లయితే మాట్లాడకూడదా? ఆడది మనిషి కాదా? ఎర్రబెల్లి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు. అవుతాపూర్ గ్రామంలో వైఎస్సార్ విగ్రహ ఆవిష్కరణకు వచ్చిన మహిళల లిస్ట్ తీయమని ఎర్రబెల్లి చెప్పారంట. వాళ్లకు పెన్షన్‌లు ఆపుతారంట. ప్రభుత్వ పథకాలు ఆపుతారాంట. ఎవడబ్బ సొమ్మనుకుంటున్నావ్ ఎర్రబెల్లి. నీ అబ్బ సొమ్మా. మీ పెత్తనం ఏంటి? మీ జాగీరా?' అంటూ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. కనుసైగ చేస్తే చాలు తమ పార్టీ కార్యకర్తలు తరిమి కొడతారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేసిన వ్యాఖ్యలకు కూడా షర్మిల కౌంటర్ వేశారు. శంకర్ నాయక్ సైగ చెయ్యి.. ఎవడొస్తాడో చూస్తా అంటూ సవాల్ విసిరారు. మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది కాదు ఈ వైఎస్సార్ బిడ్డ అని ధ్వజమెత్తారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో మాట్లాడిన షర్మిల.. ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై మాటలతో ఎదురుదాడి చేశారు.'శంకర్ నాయక్ బెదిరించే ధోరణిలో మాట్లాడుతున్నాడు. పాదయాత్రను అడ్డుకునేలా కార్యకర్తలను ఉసి గొల్పుతున్నారు. శంకర్ నాయక్ సైగ చెయ్ ఎవగడొస్తాడో చూస్త. మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది కాదు ఈ వైఎస్సార్ బిడ్డ. ప్రజల పక్షాన నిలబడి, కొట్లాడుతున్నందుకు భయపడాలా..?. మీరు చేసిన మోసాలు ఎత్తి చూపిస్తున్నందుకు భయపడాలా..?. మీ నోరు తెరిస్తే చాలు అన్ని అబద్ధాలు. శంకర్ నాయక్ ఒక కబ్జా కోర్. జనాల దగ్గర భూములు గుంజుకోడమే ఆయనకు తెలుసు.' 'అంటూ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు.

మెడికల్ కాలేజీల్లో తెలంగాణకు అన్యాయం

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తీరు మరీ దారుణం
విభజన ఒప్పందాలను తుంగలో తొక్కిన కేంద్రం
మీడియా సమావేశంలో మండిపడ్డ హరీష్ రావు

సిద్దిపేట,ఫిబ్రవరి17 (యదార్థవాది) :మెడికల్ కాలేజీల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందని, ఆ అన్యాయంపై తాము కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఖమ్మం, కరీంనగర్‌కు మెడికల్ కాలేజీలు ఇవ్వమని కేంద్రం చెప్పడంపై ఆయన మండి పడ్డారు. తమకు మెడికల్ కాలేజీలు ఇవ్వమని చెప్పిన బీజేపీకి ఎందుకు ఓటు వేయాలో కరీంనగర్, ఖమ్మం ప్రజలు ఇప్పుడు ఆలోచిస్తారని అన్నారు. ఎంపి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డిలతో కలసి ఆయమన మీడియాతో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో ఉన్నదేమీ లేదని, అంతా డొల్ల అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పేదల మేలుకు సంబంధించిన ఒక్క అంశం కూడా కేంద్ర బడ్జెట్‌లో లేదన్నారు. పైగా కార్పొరేట్‌లకు పన్నులు తగ్గించారని విమర్శించారు. రైతుల గురించిగానీ, మహిళల గురించిగానీ, వృత్తుల గురించిగానీ,

పేదల గురించిగానీ బడ్జెట్‌లో ప్రస్తావన లేదని, పేదలకు కోతలు పెట్టినారే తప్ప మేలు చేయలేదని మండిపడ్డారు. డీడీ డైలాగ్ పేరుతో గురువారం హైదరాబాద్‌లో దూరదర్శన్ నిర్వహించిన ప్రోగ్రామ్‌లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ గురించి పూర్తిగా అబద్ధాలు మాట్లాడి బురదజల్లే ప్రయత్నం చేశారని మంత్రి విమర్శించారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడిరది నూటికి నూరుపాళ్లు నిజమని, ఆయన ప్రతి మాట ఆధారాలతో, లెక్కలతో మాట్లాడారని వెల్లడిరచారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంపై ప్రేమ ఉంటే కేంద్రం మెడికల్ కాలేజీలు కేటాయించాలని మంత్రి కోరారు. అదేవిధంగా రాష్ట్రానికి రావాల్సిన రూ.1.25 లక్షల కోట్ల నిధులు విడుదల చేయాలన్నారు. విభజన చట్టం ప్రకారం సంక్రమించిన అన్ని హక్కులను కేంద్రం గౌరవించాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు రావాల్సిన నిధులను ఇవ్వకుండా కేంద్రం ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. కేంద్రప్రభుత్వ పెద్దలు ఫైనాన్స్ కమిషన్ నిర్ణయాలను తుంగలో తొక్కి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. జీఎస్టీ నిధులను తెలంగాణకు ఇచ్చి ఏపీకి ఎందుకివ్వరని ప్రశ్నించారు. ఆర్టికల్ 293కి లోబడి తెలంగాణ రాష్ట్రం అప్పులు తీసుకుందని, తీసుకున్న నిధులతో ప్రాజెక్టు నిర్మాణాలను, అభివృద్ధి పనులను చేపట్టామని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు తెచ్చి అభివృద్ధి చేయకపోగా మిత్తీలు కడుతోందని విమర్శించారు. రాష్ట్రంలోనూ అప్పులు పెరగడానికి కేంద్రమే కారణమని ఆరోపించారు.

జనహృదయ నేత కేసీఆర్ : ధర్మారెడ్డి

రాజేంద్రనగర్ ఫిబ్రవరి 17 (యదార్థవాది) జనహృదయ నేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రదాత బంగారు తెలంగాణ నిర్మాత బీఆర్ఎస్ పార్టీ అధినేత బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు ధర్మారెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఉప్పరపల్లి పార్టీ కార్యాలయం వద్ద కేక్ కటింగ్ చేసి మొక్కను నాటి నీళ్ళు పోసి సంబురాలు చేసుకున్నారు.అనంతరం 100 మందికి పైగా అల్పాహారం అందజేశారు.ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి పాలనను కోరుకుంటున్నారని రానున్న ఎన్నికలే లక్ష్యంగా సమిష్టిగా కృషిచేసి ముఖ్యమంత్రి రాష్ట్ర పగ్గాలు చేపట్టి హ్యాట్రిక్ విజయం సాధించే దిశగా పనిచేస్తామని అన్నారు.అరుణ్ రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు కాటి దేవేందర్ డివిజన్ వైస్ ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దార దాస్ మహాత్మ జాయింట్ సెక్రటరీ బండ్ల నరేందర్ బీఅర్ఎస్వీ నాయకుడు కట్టెలమండి గౌతమ్ కమల్ కుమార్ నరేందర్ రెడ్డి గిరిబాబు కె.వి శివగౌడ్ వెంకటేశ్వరరావు రామకృష్ణ మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకు ఎరకేసులో చుక్కెదురు

హైకోర్టు తీర్పుపై స్టేకు సుప్రీం నిరాకరణ
తదుపరి విచారణ 27కు వాయిదా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 (యదార్థవాది) : సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి షాక్ తగిలింది ఎమ్మెల్యేల ఎర వ్యవహారంపై దాఖలైన పిటిషన్లను శుక్రవారం ధర్మాసనం విచారణ జరిపింది. హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వడానికి సుముఖత చూపలేదు. కనీసం విచారణ పూర్తయ్యేంతవరకూ ఎవరినీ అరెస్ట్ చేయవద్దని సీబీఐ కు ఆదేశాలు ఇవ్వాలన్న తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనపై కూడా సుప్రీం కోర్టు స్పందించలేదు. సీబీఐను తాము కంట్రోల్ చేయలేమని జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంటూ తదుపరి విచారణ ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. ఫాం హౌస్ కేసు విచారణ వాయిదా పడిరది. తెలంగాణ ప్రభుత్వ తరఫు న్యాయవాది వాదనలు వినిపించేందుకు మరికొంత సమయం కావాలని కోరడంతో సుప్రీంకోర్టు విచారణను 27వ తేదీకి వాయిదా వేసింది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసును సీబీఐకి అప్పగిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంను ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడా ధర్మాసనం విచారణ జరిపింది. తెలంగాణ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన అడ్వొకేట్ దుష్యంత్ దవే.. ఈ కేసులో నిందితులపై సీరియస్ ఆరోపణలు ఉన్నాయని అయినా సిట్ దర్యాప్తు పక్కనపెట్టారని ధర్మాసనానికి విన్నవించారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందన్న ఆయన.. సీబీఐ, ఈడీలు కూడా రోజు లీకులిస్తున్నాయని కోర్టుకు చెప్పారు. కేసులో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి వ్యతిరేకంగా ఆధారాలున్నాయని, అలాంటప్పుడు సీబీఐ వద్దకు ఎలా వెళ్తామని దవే ప్రశ్నించారు. గురువారం రాత్రి 9 గంటలకు కేసు లిస్ట్ అయినందున వాదనలకు మరింత సమయం కావాలని న్యాయస్థానాన్ని కోరారు. మరోవైపు కేసులో కీలక ఆధారాలు లీక్ చేశారన్న విషయాన్ని ప్రతివాదుల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన జస్టిస్ గవాయ్.. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఆధారాలను మీడియాకే కాదు.. జడ్జీలకు పంపారని అన్నారు. ఇరు పక్షాల వాదనల అనంతరం కేసు విచారణను ఈ నెల 27కు వాయిదా వేశారు.

భారత ప్రజాస్వామ్యాన్ని బలహీన పరచే కుట్ర

అమెరికన్ ఇన్వెస్టర్ జార్జి సోరోస్ వ్యాఖ్యలపై స్మృతి ఆగ్రహం

న్యూఢల్లీఫిబ్రవరి17 (యదార్థవాది) :అదానీ అంశంపై అమెరికాకు చెందిన బిలియనీర్ ఇన్వెస్టర్ జార్జి సోరోస్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి స్మృతి ఇరానీ మండిపడ్డారు. కొన్ని విదేశీ శక్తులు మన ప్రజాస్వామ్యాన్ని టార్గెట్ చేసుకుని బలహీన పరచేందుకు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. భారత ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచేందుకు ఎవరెన్ని దుష్ట పన్నాగాలు పన్నినా ప్రధాని మోదీ నాయకత్వంలో బలంగా ఎదుర్కొంటామని అన్నారు. శుక్రవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, జార్జి సోరోస్ తన వ్యక్తిగత అవసరాల కోసం ప్రభుత్వాన్ని ప్రభావితం చేయాలనుకోవడం ఆయన ప్రకటనలో స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ప్రధాని మోదీ వంటి వారిని టార్గెట్‌గా చేసుకునేందుకే ఆయన బిలియన్ డాలర్ల ఫండిరగ్ ప్రకటించినట్టు మంత్రి విమర్శించారు. ఇండియాలో ప్రతి ఐదేళ్లకు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వాన్ని ఎన్నుకుంటున్నామని స్మృతి ఇరానీ గుర్తు చేశారు. దేశ ప్రజాస్వామ్యం ఎప్పటికీ చెక్కుచెదరదని అన్నారు. జార్జి సోరోస్ తన శక్తియుక్తులను ఇండియాకు కాకుండా తన దేశానికి లబ్ది పొందేందుకు ఉపయోగిస్తుంటారని, అదానీ గ్రూప్ అంశంపై ఆయన ఆలోచనా ప్రక్రియ, ప్రకటనలను భారతీయులంతా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.'ప్రపంచంలోనే ఐదవ బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగడంపై ప్రధాని మోదీని అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులతో పాటు, ఇంగ్లాడ్ ప్రధాని బహిరంగంగా ప్రశంసించారు. ఇలాంటి తరుణంలో ఒక సామ్రాజ్యవాద పెట్టుబడిదారు వ్యాఖ్యలు వెలుగుచూశాయి' అని స్మృతి ఇరానీ అన్నారు. జార్జి సోరోస్ ఎవరికి నిధులు ఇస్తున్నారనే విషయం మీడియా వ్యక్తులందరికీ బాగా తెలుసునని, ఆయన మోదీని లక్ష్యంగా చేసుకున్నారని, భవిష్యత్తులో కూడా ఆయన టార్గెట్ అదే విధంగా ఉండబోతోందని చెప్పారు.

హన్మకొండలో శివరాత్రి వేడుకలు

హాజరు కానున్న గవర్నర్ తమిళసై

హన్మకొండ,ఫిబ్రవరి17 (యదార్థవాది) :ఓరుగల్లులో జరిగే శివరాత్రి వేడుకల్లో గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ పాల్గొననున్నారు. మహా శివరాత్రి సందర్భంగా హనుమకొండలో ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తోన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుకలకు గవర్నర్ హాజరు కానున్నారు. అందుకోసం ఇండస్ ఫౌండేషన్ నిర్వాహకులు హయగ్రీవాచారి గ్రౌండ్ లో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ శివరాత్రి మహోత్సవాలకు గవర్నర్ తమిళి సైతో పాటు అవధాని మాడుగుల నాగఫణిశర్మ, సినీ డైరెక్టర్ విజయేంద్ర ప్రసాద్, సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ కూడా హాజరుకానున్నారు. ఓరుగల్లు వైభవం ప్రతిబింబించేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఇండస్ ఫౌండేషన్ ఛైర్మన్ రాకేష్ రెడ్డి, నరహరి వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. జాగరణ కోసం పెద్ద ఎత్తున తరలి వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొని, పవర్ బోర్వెల్ ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు లంకాల దీపక్ రెడ్డి, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్ మధు, రాజేంద్ర రాథోడ్, తేజ, గణేష్ గౌడ్ కొత్త వెంకటేష్, కృష్ణ, మహాదీ తివారి పాల్గొన్నారు.

-జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 17 (యదార్థవాది)

రేషన్ డీలర్ పై కేసు నమోదు

కరీంనగర్, ఫిబ్రవరి 17 (యదార్థవాది) కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఊటూరు గ్రామంలోని రేషన్ డీలర్ల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని శుక్రవారం నిఘా దినపత్రిక ప్రచురించింది. దీనిపై స్పందించిన డిప్యూటీ తహసిల్దార్ లు ఆ రేషన్ షాప్ లలో శుక్రవారం తనిఖీలు నిర్వహించగా, 234 నెంబర్ గల రేషన్ షాప్ లో 57.47 క్వింటాళ్ల బియ్యం తక్కువగా ఉంది. దీంతో సదరు రేషన్ డీలర్ పై విచారించి పిడిఎఫ్ కేసు నమోదు చేసి, బయోమెట్రిక్, వెయిట్ మిషన్ లను బైండోవర్ చేసుకున్నట్టు డిప్యూటీ తహసిల్దార్ ఎం ఎ నవాజ్, ఎలక్ట్రన్ డిప్యూటీ తహసిల్దార్ హరికిరణ్ లు తెలిపారు. తనిఖీ సమయంలో గ్రామస్తులు వచ్చి రేషన్ డీలర్ల ఆగడాలను అధికారులతో విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలగందుల సుదర్శన్, ఎంపీటీసీ గోపు మమత శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ సత్యనారాయణ, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

దుర్మెడ్ లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 17 (యదార్థవాది) కరీంనగర్ రూరల్ మండలం దుర్మెడ్ గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్,నాయకులు ముత్తునూరి రాజుకమల్ ,నేరెళ్ల మహేష్, పూదరి మహేష్ ,పొలగాని గట్టి యాదవ్, పూదరి కరుణాకర్,వేల్పుల సంపత్, మల్లెపువ్వు మధు,మేడ ప్రసన్న, ఇక్కుర్తి అనిల్, జాగిరి మహేష్, సాయిళ్ళ తిరుపతి,జాగిరి రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైకాలజిస్ట్ ల సంఘం సభ్యత్వ నమోదు

జిల్లా అధ్యక్షులు ఎజ్రా మల్లేశం

రామడుగు, ఫిబ్రవరి 17 (యదార్థవాది): తెలంగాణ సైకాలజిస్ట్ ల సంఘం (టిపిఏ) ఆధ్వర్యంలో ఈ నెల 18 నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎజ్రా మల్లేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 1500 మంది సభ్యులు కలిగి ఉన్న ఏకైక అతిపెద్ద సంఘంగా తమ సంఘం నిలుస్తుందని అన్నారు. జిల్లాలో ఈనెల 18 నుంచి 28 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. సైకాలజీలో పీజీ చేసిన వారు ప్రస్తుతం పీజీ చదువుతున్న విద్యార్థులతో పాటు ఇప్పటికే పూర్తయి వివిధ కళాశాలలో సంస్థల్లో పనిచేస్తున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఇందులో చేరాలనే ఆసక్తి గలవారు 9959012366 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని ఆయన కోరారు.

వీధి దీపాల కోసం వినతిపత్రం

ముస్తాబాద్, ఫిబ్రవరి 17 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండల సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డికి త్రీ పేస్ కరెంట్,వీధి దీపాలు మంజూరు చేయాలని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ ముస్తాబాద్ పోతుగల్ ప్రధాన రహదారి నుండి శ్రీ విఘ్నేశ్వర, వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, బుడగ జంగాల కాలనీకి వెళ్లడానికి వీధి దీపాలు లేక చాలా ఇబ్బందిగా ఉందని వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని,అలాగే త్రీ ఫేస్ కరెంట్ సరఫరా చేయాలని సెస్ డైరెక్టర్ అంజి రెడ్డికి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా వినతి పత్రం అందజేశామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నర్మాల సద్గుణచారి, ప్రధాన కార్యదర్శి కల్వకోట రాజు,ఓరగంటి పెద్దతిరుపతి, ఓరగంటి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి భక్తులకు అన్నదానం

వేములవాడ, ఫిబ్రవరి 17 (యదార్థవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో మహాశివరాత్రి సందర్భంగా వేములవాడకు విచేస్తున్న రాజన్న భక్తులకు మూడు రోజుల పాటు నిర్వరామంగా జరిగే అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్ బాబు చేతుల మీదుగా అన్నదాన సేవలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భాజపా నేత ప్రతాప రామకృష్ణ,మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, కాంగ్రెస్ నేత అది శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మన చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మోటూరి మధు అధ్వర్యంలో మహా శివరాత్రి జాతర ఉత్సవాల నేపథ్యంలో వచ్చే భక్తుల సౌకర్యార్థమై అన్నదాన సేవలు నిర్వహించడం హర్షణీయమని, ఇది ఓ బృహత్కర గొప్ప కార్యమని,ఈ బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకుంటున్న ట్రస్ట్ సభ్యులకు, దాతలకు, ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని కొనియాడారు. అనంతరం మన చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మోటూరి మధు మాట్లాడుతూ ఇట్టి బృహత్తర కార్యక్రమంలో విరాళాలు అందించి, పాలుపంచుకుంటున్న,సహకరిస్తున్న దాతలకు,నా తోటి ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మన చరిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మోటూరి మధు అన్నారు.ఈ కార్యక్రమంలో బారాస పార్టీ పార్టీ సభ్యులు ఎర్రం మహేష్ ,కౌన్సిలర్లుబిబుస్స శ్రీనివాస్,వాసవి సేవా సమితి సభ్యులు, మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన బిఆర్ఎస్ నేతలు

కారేపల్లి, ఫిబ్రవరి 17 (యదార్థవాది) కారేపల్లి: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను వైరా నియోజకవర్గ శాసన సభ్యులు లావుడియా రాములు నాయక్ ఆదేశాల అనుసారం కారేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉమాశంకర్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, వైస్ ఎంపీపీ రావురి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇప్లవత్ బన్సిలాల్, ఎంపిటిసిలు పాండ్యా నాయక్, రమేష్ నాయక్, సోనీ జన్ను, బిఆర్ఎస్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, అడ్డగోడ బలయ్య, అజ్మీర వీరన్న, తోటకూరి రాంబాబు, పప్పుల నిర్మల, బానోత్ పద్మావతి, అజ్మీర అరుణ, తోటకూరి శోభ, ఆడప పుల్లారావు, దేగల ఉపేందర్, భాస్కర్ నాయక్, మోహన్, ఎర్రబెల్లి రఘు, బిందె రమేష్, పిల్లి వెంకటేశ్వర్లు, కోటి నాయక్, వీరన్న చక్రం, కుమార్ నాయక్, జాల సాంబ, హరు నాయక్, తొగర శ్రీను, రామారావు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అన్యాయం జరగకూడదు

సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

తాండూరు, ఫిబ్రవరి 17 (యదార్థవాది) బషీరాబాద్ మండల కేంద్రంలోని నావంధి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ చైర్మన్ వెంకటరాం రెడ్డి అధ్యక్షతన పాలకమండలితో అత్యవసర సమావేశం నిర్వహించారు. శనగల కొనుగోలు కేంద్రంలో రైతుల శనగల కొనుగోలులో హమాలీలు చేతివాటం చేయడంతో హమాలీలకు జైలుకు తరలించారు. సీఈఓ వెంకటయ్య పై సైతం కేసు నమోదు కావడంతో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగిందని సొసైటీ చైర్మన్ వెంకటరాంరెడ్డి తెలిపారు. సమావేశంలో ఉన్నతాధికారుల ఆదేశాలను సారం సొసైటీ సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో సీఈవో వెంకటయ్యను సీఈఓ పదవి నుంచి తొలగించారు. అదే స్థానంలో సొసైటీలో విధులు నిర్వహిస్తున్న బందయ్యను నూతన సీఈవోగా చైర్మన్ వెంకట రాంరెడ్డి సమక్షంలో నియమించారు. అంతకుముందు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ.. సొసైటీ ద్వారా రైతులకు అన్యాయం జరగకూడదని సూచించారు. పోలీసులతో తిరిగి ప్రాథమిక విచారణ చేయించి, రైతులకు పూర్తి న్యాయం చేయాలని కోరారు. సొసైటీ చైర్మన్ వెంకటరాం రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు న్యాయం చేయాలనే సదుద్దేశంతోనే తాను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

పినపాక, ఫిబ్రవరి 17 (యదార్థవాది) మహాశివరాత్రి సందర్భంగా మండల వ్యాప్తంగా శివాలయాలు శివనామస్మరణతో మారుమోగనున్నాయి. పరమశివునికి అత్యంత ప్రీతిపాత్రమైనదిగా హిందువులు భక్తిప్రపత్తులతో జరుపుకునే మహాశివరాత్రి ఉత్సవాలకు మండలంలోని శివాలయాలు సర్వ సుందరంగా ముస్తాబవుతున్నాయి. మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు, సంప్రదాయానుగుణంగా శివపార్వతుల కల్యాణం జరిపించేందుకు గ్రామ ప్రజలు మరియు ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం మహాశివరాత్రి వేడుకలకు మండలంలోని ప్రధాన శివాలయాలు విద్యుద్దీపకాంతులతో దేదీప్యమానంగా వెలుగొందునున్నాయి. పినపాక మండలంలోని పాత రెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని చింతల బయ్యారం, సీతంపేట, దుగునేపల్లి గ్రామంలో స్వయంభు గా పూజించే శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారికి మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు పేర్కొన్నారు. విద్యుద్దీపాలతో ఆలయాన్ని తలపించేలా ఆలయం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. శనివారం ఉదయం గోదావరి నది తీరాన పుణ్య స్థానాలు ఆచరించి,అభిషేకాలు, తీర్థప్రసాదాలు, మహామంగళ హారతి తదితర పూజలు చేయనున్నట్లు తెలిపారు. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.రాత్రి 1.00 గంటకు శివపార్వతుల కల్యాణం జరుగునని, అదేవిధంగా రాత్రంతా భజన ,కోలాట సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఉత్సవాలకు హాజరై పరమశివుని కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

మహా శివరాత్రికి భారీ ఏర్పాట్లు

కాకినాడ, ఫిబ్రవరి 17 (యదార్థవాది) కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ దుర్గా రాజరాజేశ్వరి సమేత శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో 23వ మహాశివరాత్రి కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం జరగనున్న మహాశివరాత్రి ఏర్పాట్లను దేవస్థానం చైర్మన్ భూశాల కొండబాబు, శివాలయం అర్చకులు పాలంకి బద్రి నారాయణ మూర్తి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శివరాత్రి మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం రాత్రి "జాగరణ" తాడిపెద్ది సంబరం,వేట్లపాలెం వారిచే బాణాసంచా కాల్పులు. రాజపూడి వారిచే కోలాటం ప్రదర్శిన,శ్రీరంగపట్నం వారిచే అఘోరాల ప్రదర్శన, పెద్దాపురం వారిచే యంగ్ డాన్స్ ప్రోగ్రామ్, తప్పిడిగుళ్ళ ప్రోగ్రామ్, కేరళ వాయిద్యములతో పాటు శనివారం ఉదయం స్వామి వారి దర్శనం స్వర్గీయ గొల్ల సత్యనారాయణగారి ఆశయ సాధనతో కమిటీ వారి ఆధ్వర్యంలో స్వామి వారికి వీరభద్రుని సంబరం108 కన్యలతో పంచామృతంతో కూడిన జలాభిషేకము నిర్వహించడం జరుగుతుందన్నారు. యావన్మంది భక్తులు, దాతలు ఈ అన్నదాన కార్యక్రమానికి తమవంతు సహాయ, సహకారాలు అందించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.

అనాధ పిల్లలను ప్రభుత్వాలు ఆదుకోవాలి

ఎమ్మెల్యే ఈటల రాజేందర్

జమ్మికుంట, ఫిబ్రవరి 17 (యదార్థవాది) : తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన పిల్లలను ప్రభుత్వాలు ఆదుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఆవరణలో శుక్రవారం బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అనాధ పిల్లల పుట్టిన రోజు వేడుక కార్యక్రమానికి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనాథ పిల్లలకు విద్యని అందించడంతో పాటుఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందన్నారు. అనాధ ఆడపిల్లలకుపెళ్లిళ్లు చేసుకోవడానికి కల్యాణ లక్ష్మితో పాటు ఇంకా అదనపు స్కీం ఏర్పాటు చేయాలన్నారు అనాధ పిల్లలకు పుట్టినరోజు వేడుకలను జరిపిస్తున్న బాలవికాస సంస్థ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్ పాతకాల రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, బాలవికాస సంస్థ జమ్మికుంట కోఆర్డినేటర్ పబ్బు సులోచన తదితరులు పాల్గొన్నారు.

మట్టి పాలవుతున్న మంచినీరు

నారాయణపేట, ఫిబ్రవరి 17 (యదార్థవాది): నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని కొల్లూరు గేట్ సమీపంలో మిషన్ భగీరథ పైప్ నుండి వృధాగా పోతున్న మీరు పట్టించుకోని సంబంధించిన అధికారులు మండల కేంద్రంలోని పలు గ్రామాలలో త్రాగునీటి ఇబ్బందికరంగా పడుతున్న ప్రజలు ఓవైపు భగీరథ పైప్ లైన్ నుండి వృధాగా నేల పాలవుతున్న నీరును చూసి ప్రజలు తరలిస్తున్నారు మిషన్ భగీరథ అధికారులకు ఫోన్ చేస్తే ఫోను ఎత్తడం లేదు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు వృధాగా పోతున్న నీళ్లను రక్షించుకోవాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

శివాలయాల వద్ద పోలీస్ బందోబస్తు

పినపాక, ఫిబ్రవరి 17(యదార్థవాది) : మహాశివరాత్రి సందర్భంగా పినపాక మండలంలో గల చింతల బయ్యారం, సీతంపేట, దుగినేపల్లి శివాలయాల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేసినట్లు శుక్రవారం ఈ బయ్యారం ఎస్సై పఠాన్ నాగుల్ మీరా ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతంలో గల చింతల బయ్యారంలో ఉదయం నుండి భక్తుల రద్దీ ఉన్న కారణంగా గోదావరి వద్ద ముందస్తుగా పరిశీలించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు కూడా పుణ్య స్థానాలకు లోతుగా వెళ్ళవద్దని తెలియజేశారు. దుగినేపల్లి, సీతంపేట శివాలయయాలలో భక్తులను రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్‌కు సైతం అంతరాయం కలగకుండా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు కూడా పోలీసు వారు సూచించిన నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాలుపడితే కేసులు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. భక్తులు పోలీస్ శాఖ వారికి, ఆలయ కమిటీ సభ్యులకు సహకరించాలని కోరారు.

నాచారంలో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

నాచారం, ఫిబ్రవరి 17 (యదార్థవాది) నాచారం డివిజన్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయి జెన్ శేకర్ ఆధ్వర్యంలో నాచారం ప్రధాన రహదారిపై అనూ ఫర్నిచర్ వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కెసిఆర్ జన్మదిన వేడుకలు జరిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు భేతి సుభాష్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మేకల ముత్యం రెడ్డి అంజి కట్ట బుచ్చన్న గౌడ్ చంద్రశేఖర్ విటల్ యాదవ్ సువర్ణ సుగుణాకర్ రావు శ్రీరాం సత్యనారాయణ దాసరి కర్ణ రవీందర్ రెడ్డి రెబల్ రాజు యాదగిరి గణేష్ రాజబాబు అశోక్ రామ్ చందర్ రమేష్ తిరుపతి బాలరాజు సర్పింగ్ రావు మహేష్ రఫీకు రాజు మధు లడ్డు శివ అనిల్ కృష్ణ రాజు సుజాత శ్రీలత వాణి అజ్మేరి షాహిన్ వాసు శీను శివ దత్తు రవి నరసింహ అనిల్ శంకర్ మురళి చారి మధుకర్ మంగోల్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాగ్ అంబర్‌పేట్, ఫిబ్రవరి 17 (యదార్థవాది): అంబర్ పేట నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మ దినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నల్లకుంట రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజక వర్గంలోని గోల్నాక,అంబర్ పేట, నల్లకుంట, కాచిగూడ, బాగ్ అంబర్ పేట్ డివిజన్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ అభివృద్ధిలో గాని సంక్షేమ పథకాల్లో గాని మరెన్నో రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని పేర్కొన్నారు. అలాంటి మహోన్నత ఆశయాలు కలిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని అంబర్ పేట నియోజకవర్గ ప్రజలందరికీ తరపున ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, కాచిగూడ కాంటెస్టెడ్ కార్పొరేటర్ డాక్టర్ శిరీష, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు: ఎస్ఐ

పెబ్బేరు, ఫిబ్రవరి 17 (యదార్థవాది) మైనర్ బాలబాలికలు బైకులు, ఇతర వాహనాలను నడిపితే ఉపేక్షించేది లేదని, ఆయా వాహనాలపై కేసులు నమోదు చేసి సీజ్ చేస్తామని శుక్రవారం ఎస్ఐ జగదీష్ రెడ్డి హెచ్చరించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెబ్బేరు లో వాహనాల తనిఖీలు నిర్వహించామన్నారు. తనిఖీలో నలుగురిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐమాట్లాడుతూ తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు స్కూటీలు.బైకులు ఇవ్వడం మానుకోవాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. 18ఏళ్లలోపు బాల బాలికలంతా బైకులు, స్కూటీల రైడింగ్‌కు దూరంగా ఉండాలని, ప్రమాదాల నివారణ లక్ష్యంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. 18 ఏళ్లు దాటిన యువతీ, యువకులంతా తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సును పొందాలని, వాహనాలు నడిపే సమయంలో రికార్డులు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.

జగన్ పాలనపై ప్రజల అసంతృప్తి

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు

చిలకలూరిపేటం, ఫిబ్రవరి 17 (యదార్థవాది) తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు మేరకు, రాష్ట్రంలో జరుగుతున్న ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని 41వ రోజు గణపవరం గ్రామములోని 1వ వార్డు,15వ బూత్ లో నిర్వహించడం జరిగింది. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు వార్డులోని పలు ఇళ్లను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, కరెంట్, ఆర్టీసి చార్జీలు, నాసిరకం మద్యం ధరలు, ఇసుక కొరత, నిరుద్యోగం ఇలా తదితర అంశాల గురించి ప్రజలకు అయన వివరించారు.ధరలు పెరగడంతో అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, జగన్ పాలన పై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరలు పాల్గొనడం జరిగింది.

వికలాంగులకు నిత్యావసర సరుకులు

ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

బోడుప్పల్, ఫిబ్రవరి 17 (యదార్థవాది): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బోడుప్పల్ వికలాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మేయర్ సామల బుచ్చి రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు కో-ఆప్షన్ సభ్యులు,బోడుప్పల్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గాడ్సే మార్గంలో ముందుకు సాగడమా అనే ప్రశ్న నేడు దేశ ప్రజల ముందుందని రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శులు గోవిందు శంకర్ శ్రీనివాసన్, ఉప్పుటూరు అనిల్ కుమార్ అన్నారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశం మేరకు రాష్ట్రంలో జరుగుతున్న చేయి చేయి కలుపుదాం రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దాం అనే కార్యక్రమంలో భాగంగా ఎర్లపాడు మండలం తిమ్మాపురం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రతి గుండె తలుపు తట్టి గాంధీయిజానికి గాడ్సేయిజానికి మధ్య గల తేడాను ప్రజలకు వివరిస్తూ రాహుల్ గాంధీ సందేశ పత్రాన్ని ఇంటింటికి చేర్చారు. ఈ సందర్భంగా తిమ్మాపురం దళితవాడలో రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శులు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అదుగుజాడల్లో దళిత గిరిజన వాడల అభివృద్ధి కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తీసుకువచ్చి 27 రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తే నేడు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాలను నీరుగార్చి దళితులకు అన్యాయం చేసిందని అన్నారు. రాష్ట్రంలో కాని దేశంలో కానీ దళితులు గిరిజనులు బలహీనులు ముస్లింలు మహిళలు రైతులు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయగలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఒకనాటి కాంగ్రెస్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు, భారత జాతీయ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి కారుచోల విజయ్ కుమార్, పట్టణ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు షేక్ బాషా, ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి శశి కుమార్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారు చోల స్వప్న కుమార్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ కరిమూన్, కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు కే శ్రీహరి, కోవూరు రాజా, మాచవరపు కొండలు, తాళ్లూరి నాగేశ్వరరావు, తాళ్లూరి రామారావు, మైనారిటీ నాయకులు షేక్ ఫక్రుద్దీన్, షేక్ సిరాజ్, షేక్ బాజీ, ఎస్సీ నాయకులు మద్దెల సురేష్,జి శేఖర్ బాబు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ చేపట్టిన శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్

మోర్తాడ్, ఫిబ్రవరి 17 (యదార్థవాది): భారతీయ జనతా పార్టీ చేపట్టినటువంటి శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్, సుంకేట్ మరియు మోర్తాడ్ గ్రామాలలో శక్తి కేంద్ర ఇన్చార్జులు సభాధ్యక్షులు ఎంపీటీసీ వద్దం ప్రశాంత్, జెడి గంగారెడ్డి, కర్నే లక్ష్మి నరసయ్య, లింగాల రాముగౌడ్, ల అధ్యక్షతన నాలుగు ప్రోగ్రాములు నిర్వహించడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పుప్పాల శివరాజ్ కుమార్ గారు, అసెంబ్లీ కన్వీనర్ మల్కన్న గారి మోహన్ రెడ్డిగారుపాల్గొన్నారు, వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు దూరం చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ గారు కేంద్ర ప్రభుత్వ పథకాలకు వారి పేర్లు పెట్టుకుని ప్రజలను మోసం చేస్తున్నారు గ్రామాల్లో వచ్చే నిధులు నరేంద్ర మోడీ పంపిస్తున్నవే అలాగే నరేంద్ర మోడీ గారు పేద ప్రజల కోసం తీసుకొచ్చిన ఆయుష్మాన్ భారత్ ఐదు లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌ని ఇప్పటివరకు అడ్డుకుంది కేసీఆర్ ప్రభుత్వం అలాగే రైతులకు పంట బీమా ఫసల్ బీమా యోజన పథకాన్ని కూడా రాకుండా చేసినటువంటి ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం, ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతిదీ కూడా కెసిఆర్ ది వైఫల్యమే కనబడుతుంది కానీ అన్ని మేమే చేస్తున్నామని BRS వాళ్ళు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు, రానున్న రోజుల్లో ప్రజలందరూ వారి గుండెల్లో ఉన్నటువంటి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచడానికి సిద్ధంగా ఉన్నారని తెలంగాణలో కూడా రానున్న రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు,ఇట్టి కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పుప్పాల నరేష్, భోగదేవేందర్, తీగల రమేష్ రెడ్డి, పోలింగ్ బూత్ అధ్యక్షులు నవీన్ నాగరాజ్ మానేటి రాజేష్ పాల్డి సాగర్ యాదవ్ ముత్యాల రాకేష్ వల్లాడపు ఆజయ్, భూత్పురం గంగారెడ్డి, మోతే వెంకటరెడ్డి సాయికుమార్ బోనగిరి గణేష్, బద్దం అంజిరెడ్డి, మురళి గౌడ్, దమ్మాయి రంజిత్ కోరం ప్రకాష్, వాల్గోట్‌శేఖర్ సురేష్,కొమిరిరాము,శ్రీకాంత్ నరసయ్య ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు..

ఎడపల్లి, ఫిబ్రవరి 17 (యదార్థవాది) ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యంలో శుక్రవారం నాడు ఎంపీపీ కె.శ్రీనివాస్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు డి.శ్రీరామ్‌లు ముందుగా కెసిఆర్ జన్మదిన సందర్భంగా గ్రామంలోని పలు ఆలయాల్లో సీఎం కెసిఆర్ ప్రజలు జన్మదినం సందర్భంగా అర్చనలు పూజలు చేశారుని, అలాగే కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పోరాటాల గడ్డపైన ఉద్యమించిన వీర పుత్రుడు, స్వరాష్ట్రం కోసం అలుపెరుగని ఉద్యమం చేసిన ఉద్యమ వీరుడు, బంగారు తెలంగాణ కోసం పాటుపడుతూనే భారత భవిష్యత్తుని తీర్చిదిద్దుటకై కంకణం కట్టిన కారణజన్ముడు "దేశ్ కి నేత కేసిఆర్ అని " వారు తెలియజేశారు. అలాగే జాన్కంపేట్ లో కూడా కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాబోయే కాలంలో కూడా సీఎం కేసీఆర్ దేశ రాజకీయాల్లో రాణించి, ప్రధాని కావాలని ఆకాంక్షించారు. అలాగే సీఎం కెసిఆర్ అష్ట ఆయురోగ్యాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు జావిద్ బాబా, నాయుడు ప్రవంతి పోతన్న, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పి.గంగా ప్రసాద్, కుర్నపల్లి సర్పంచ్ రవీందర్ గౌడ్, బి.ఆర్ ఎస్ గ్రామ సెక్రెటరీ అసిఫ్, సాదిక్, మండల మైనార్టీ అధ్యక్షులు బాబర్, లాయక్ అలీ, ఉపాధి హామీ ఏపీఎం సాయిలు, అంబ%శీ% మల్లన్న, గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.

కెసిఆర్ జన్మదినం: సైకిళ్ల పంపిణీ

విద్యార్థులకు అందజేసిన ఎంపీపీ

ముస్తాబాద్, ఫిబ్రవరి 17 (యదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని ముస్తాబాద్ ఎంపీపీ శరత్ రావు ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో ప్రభుత్వ పాఠశాల బాల బాలికలకు ఎనబై సైకిళ్లు,పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శరత్ రావు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినం శుభ సందర్భంగా వారు కలకాలం ఆరోగ్యంగా ఉండాలని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు సుదూర ప్రాంతాల నుండి కాలినడకన వస్తున్నారని సరైన సమయానికి పాఠశాలలకు వెళ్ళడానికి సైకిళ్లు అందజేశామని తెలిపారు. మన ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ఈ రోజు 75 సైకిళ్లు ఇచ్చామనిఇంకా 150సైకిళ్లు త్వరలోనే వస్తాయని తెలియజేశారు. మొక్కలు నాటివిద్యార్థులు చక్కగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుకు విద్యార్థులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఎంపీపీ శరత్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య, స్థానిక సర్పంచ్ గాండ్ల సుమతి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి,రజక సంఘం అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్,పోతుగల్ ఎంపీటీసీ కొండని బాలకిషన్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్రావు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏఐటీయూసీ కృషి

కోటగిరి, ఫిబ్రవరి 17 (యదార్థవాది): కోటగిరి మండల కేంద్రంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం. సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా తను మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని అలాగే మనందరి కృషి వల్ల పోరాటం వల్ల భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని ద్వారా నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇవ్వడం జరుగుతుందని అలాగే తెలంగాణ రాష్ట్రంలో వేలకోట్ల రూపాయలు భవన నిర్మాణ సంక్షేమ బోర్డు లో ఉన్న ప్రభుత్వం మాత్రమే కార్మికుల పెన్షన్ సౌకర్యం కల్పించడానికి నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కార్మికుడు సహజ మరణం పొందితే రెండున్నర లక్షల రూపాయలు, ప్రమాద మరణానికి 10 లక్షల రూపాయలు, 58 సంవత్సరాలనుండిన కార్మికుల కు 5000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర మండల అధ్యక్షుడు నల్ల గంగాధర్, బాన్సువాడ నియోజకవర్గ సిపిఐ ఇన్చార్జ్ దుబ్బాస్ రాములు,మండల నాయకులు బుదాల రాములు, రాజు, గురువయ్య, అన్వర్, నితిన్, కొత్తపల్లి రాములు, బాలయ్య, సున్నం భరత్, హనుమాన్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అమర రాజా విద్యాలయ వార్షికోత్సవం

తిరుపతి, ఫిబ్రవరి 17 (యదార్థవాది): జేగుంట మండలం కరకంబాడి నందు గల అమర రాజా విద్యాలయంలో 27వ వార్షిక దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా రిటైర్డ్ యస్.వి.యూనివర్శిటీ ప్రొఫెసర్,డీన్, కిరణ్ క్రాంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమర రాజా సంస్థల అధినేత గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ తన ఉద్యోగస్తుల పిల్లలందరికీ నాణ్యమైన విద్యను డిజిటలైజేషన్ పరంగా అభివృద్ధి చెందే దిశలో అన్ని సదుపాయాలను కల్పించామని చెప్పారు. ముఖ్యఅతిథి కిరణ్ క్రాంతి చౌదరి మాట్లాడుతూ విజయం సాధించాలంటే క్రమశిక్షణ చాలాముఖ్యమని చెప్పారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరీనేని రమాదేవి, రాజన్న ట్రస్ట్ హెడ్ సతీష్ ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి దేవప్రియ,ఉప ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బడంగ్ పేటలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

బాలాపూర్, ఫిబ్రవరి 17 (యదార్థవాది) బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ గాంధీనగర్ కూడలిలో స్థానిక కార్పొరేటర్ సూర్నగంటి అర్జున్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి అనంతరం చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభవిష్యతు కోసం ముఖ్యమంత్రి కంటున్న కలలు సాకారం కావాలని,తెలంగాణ అభివృద్ధిపలాలను దేశమంతటా అందించాలంటే దేశానికి కేసీఆర్ నాయకత్వం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ ఎస్ అధ్యక్షుడు బొట్టు వెంకటేష్ ఉపాధ్యక్షుడు కర్ణకోట నరేష్ సాయిబాబా గౌడ్, శర్మ, వాసుదేవ రెడ్డి, విద్యాసాగర్, సీహెచ్ కృష్ణమూర్తి మోగిలి తిరుపతయ్య, పరమేశ్వర్ విట్టల్, రమేష్ చారి రవి నాయక్ అంబటి అర్జున్ ప్రదీప్ ప్రవీణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మీర్పేట్ లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

బాలాపూర్, ఫిబ్రవరి 17 (యదార్థవాది) ముఖ్యమంత్రి కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలను మీర్పేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జిల్లెల గూడ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వేద పండితుల సమక్షంలో పూజలు నిర్వహించి, 1008 కొబ్బరికాయలను కొట్టారు. అనంతరం జిల్లెల గూడ లలితా నగర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి పలువురికి పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి జన్మదినోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, బీ ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ గౌడ్, జనరల్ సెక్రటరీ శ్రీను నాయక్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌతమ్ నగర్ లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

గౌతమ్ నగర్, ఫిబ్రవరి 17 (యదార్థవాది): ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను మల్కాజ్గిరి లోని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో సాయి నగర్ చౌరస్తాలో స్థానిక గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాము యాదవ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్, ఫిబ్రవరి 16 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం (గౌడ హాస్టల్ ప్రెసిడెంట్) హిమాయత్ నగర్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావు, మహిళా అధ్యక్షురాలు అనురాధ గౌడ్ చేతుల మీదుగా గోళ్ళ సుజాత గౌడ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, విధాత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూనాకు ఈ అవకాశం ఇచ్చినపెద్దలందరికీ ధన్యవాదములు. అలాగే సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొగుళ్ళ అశోక్ గౌడ్‌కి, శోభ గౌడ్, విజయలక్ష్మి గౌడ్, దీప గౌడ్ పద్మ గౌడ్ కిషన్ గౌడ్ కి,పద్మ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు నాచగోని రాజయ్య గౌడ్‌కి, రాష్ట్ర నాయకులకు, కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను ఆమె అన్నారు.

తెలంగాణ జాతిపిత కేసీఆర్

జమ్మికుంట, ఫిబ్రవరి 17 (యదార్థవాది) తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎనలేని కృషి చేసి రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిగా ప్రజల్లో గుండెల్లో నిలిచిపోతారని తెలంగాణకు ఆయన జాతిపిత అని ఎంపీపీ సరిగోమ్ముల పావని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఎంపీపీ ఆధ్వర్యంలో కేకు కోసి మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ పావని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మోటపోతుల బలయ్య, ఎక్కటి సంజీవరెడ్డి, జిల్లెల్ల తిరుపతిరెడ్డి, పోడేటి రామస్వామి, విక్రమ్, ఓడెలు, సచిన్ రెడ్డి, కుమార్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నాగయ్యకు పులివర్తి నివాళులు

చంద్రగిరి, ఫిబ్రవరి 17 (యదార్థవాది) తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పెద్దరామాపురం పంచాయతీ చిగరపల్లి హరిజనవాడకు చెందిన కె.నాగయ్య(75)శుక్రవారం మృతి చెందారు.మృతి చెందిన విషయం తెలుసుకున్న టిడిపి చంద్రగిరి నియోజకవర్గం ఇంచార్జ్ పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ స్వగ్రామానికి చేరుకుని కె.నాగయ్య పార్థివ మృత దేహానికి ఘనంగా నివాళులర్పించి,తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం నింపి అండగా ఉంటామని తెలియజేశారు.అలాగే మండలంలోని టిడిపి నాయకులు బోయపాటి నాగరాజు నాయుడు,ఫల్గుణ కుమార్, అనంతనేని బాలాజీ నాయుడు,బుల్లి నాయుడు,మోహన్ కృష్ణ,వినోద్ కుమార్ రెడ్డి,శ్రీనివాసులు,టీడీపీ కార్యకర్తలు కలిసి మృతి చెందిన వ్యక్తికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విగ్రహ నిర్మాణానికి బత్తల దంపతుల విరాళం

చంద్రగిరి, ఫిబ్రవరి 17 (యదార్థవాది) : తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఊట్లవారిపల్లి సమీపాన ఆనందగిరి కొండపై వెలసిన శ్రీసు బ్రహ్మణ్యస్వామి ఆలయ ప్రాంగణంలో 54 అడుగుల స్వామివారి విగ్రహ నిర్మాణం కోసం యాభై ఒక్క వేల నూటపదహారు రూపాయలు బత్తలమౌనిష,ముఖేష్ చౌదరి దంపతులు ఆలయ చైర్మన్ మహాసముద్రం పట్టాభి రెడ్డికి శుక్రవారం అందజేశారు. విరాళా అందించిన దంపతులకు ఆలయ చైర్మన్ మహాసముద్రం పట్టాభి రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్‌లు కలిసి సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. విగ్రహం నిర్మాణం కోసం దాతలు విరాళాలు ఇచ్చుటకు ముందుకు రావాలని ఆలయ చైర్మన్ పిలుపు నిచ్చారు.

నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

బిబీఎస్ కళాశాలలో ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన

శంకర్ పల్లి, ఫిబ్రవరి 17(యదార్థవాది) : నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏ సి పి నారాయణ నాయక్ అన్నారు. శుక్రవారం శంకర్పల్లి మండలం దొంతన్ పల్లి గ్రామ పరిధిలో బిబీఎస్ కళాశాలలో ట్రాఫిక్ నియంత్రణ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కె.నారాయణ నాయక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సైబరాబాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియంత్రణలు పాటించాలని విద్యార్థులకు సూచించారు.అతి వేగంతో నిర్లక్ష్యంగా డ్రైవింగ్‌తో ఎక్కువ ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని విద్యార్థులకు తెలియజేశారు. జరిగిన రోడ్డు ప్రమాదాలతో ఓ మహిళ మృతి చెందిందని సంఘటన కుటుంబ సభ్యులకు ఎంతో బాధాకరమని తెలిపారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాలకు బాధ్యులు అయితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని విద్యార్థులకు హెచ్చరించారు. అవగాహన కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలిసి ట్రాఫిక్ నియంత్రణపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ సైబరాబాద్ శ్రీనివాస్ నాయుడు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శంషాబాద్ డివిజన్ శంకర్పల్లి సిఐ మహేష్ గౌడ్ బిబీఎస్ కళాశాల యాజమాన్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోతుంది. కార్పొరేటర్ల మైన తాము ప్రజలచేత ఎన్నుకోబడ్డాం అన్న సంగతి మరిచి, మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు అన్న విధంగా తయారయింది కార్పొరేటర్ల సంగతి. ఇక విషయంలోకి వస్తే తన డివిజన్ పరిధిలో ఎవరైనా తప్పు చేస్తే సరిదిద్దాల్సిన కార్పొరేటరే తానే పరిధిలు దాటి పక్క వారికి ఇబ్బందులు కలిగించే విధంగా ఇంటి నిర్మాణం చేస్తూ ఇదేంటని ప్రశ్నిస్తే 24వ డివిజన్ కార్పొరేటర్ ఏంపాల అనంతరెడ్డి దౌర్జన్యానికి దిగుతున్నాడని బాధితులు వాపోయారు.వివరాల్లోకి వెళితే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్, మారుతినగర్ కాలనీ,రోడ్ నెంబర్ 2 లో కార్పొరేటర్ ఏంపాల అనంతరెడ్డి 136 గజాల పాత ఇంటిని కూల్చి ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా మా ఇంటి కాంపౌండ్ కు ఇంచ్ స్థలం కూడా వదలకుండా ఇల్లు కడుతూ పక్కనే ఉన్న మా ఇంటికి ఇబ్బందులు కలిగిస్తున్నాడని ఇంటి యజమాని గూడూరు పాండురంగారెడ్డి,అనంతలక్ష్మి దంపతులు మీడియాతో తమగోడు వెళ్ళబోసుకున్నారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న కార్పొరేటర్ ఇలా చేయడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ సెట్ బ్యాక్ లేకుండా కడుతున్న ఇంటి నిర్మాణం విషయమై కార్పొరేటర్‌ను పలుమార్లు ఇలా ఎందుకు కడుతున్నారని ప్రశ్నిస్తే నా ఇల్లు నా ఇష్టం వచ్చినట్టు కట్టుకుంటాను మీ దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరిస్తున్నారని బాధితులు కన్నీళ్ల పర్యంతమయ్యారు. కార్పొరేటర్ అయినంత మాత్రాన పక్కవారికి ఇబ్బందులు కలిగించే పనులు చేయొచ్చా అని వాళ్ళు ప్రశ్నించారు. అధికారం ఉంది కదా అని ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడితే మాలాంటి సామాన్యుల గతి ఏం కావాలని ఆవేదన వ్యక్తం చేశారు.టీఎస్ బీఫాస్ కు విరుద్ధంగా నిర్మిస్తున్న ఇంటిని మాకు ఇబ్బందులు లేకుండా సెట్ బ్యాక్ చేసి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.మాకు న్యాయం చేయాలని కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్టు బాధ్యతలు పేర్కొన్నారు.

హామీలను తుంగలో తొక్కిన బిఆర్ఎస్

ప్రజాగోస యాత్రలో పాల్గొన్న నేతలు

పాలకుర్తి, ఫిబ్రవరి 16 (యదార్థవాది) భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొండాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమానికి కమ్మగాని శ్రీకాంత్ అధ్యక్షత వహించగా జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్ ,దొంగరి మహేందర్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ తెరాస ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిందు అని రైతులకు ఉచిత ఎరువులు, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తమని చెప్పి రోజుకు కనీసం 8 గంటల విద్యుత్ ఇవ్వడం లేదని, రైతులను మోసం చేసిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల అప్పుడు చెప్పిన రైతు రుణమాఫీ నేటికీ జరగలేదని, దళితులకు దళిత బంధు ఇస్తామని చెప్పి ప్రతి గ్రామానికి కనీసం ఐదుగురికి కూడా ఇవ్వలేదని మిగిలిన వారు దళితులు కారా అని ప్రశ్నించారు, ఎందుకో ఉద్యోగం రాలేదని మిషన్ భగీరథ నీళ్లు రాలేదని నిరుద్యోగ భృతి ఊసలేదని ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ఎన్నికల అప్పుడు ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రభుత్వం నెరవేర్చలేదని ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు కళ్ళు తెరవాలని, తెరాస ను ఓడించాలని భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచేందుకు రాష్ట్రంలో బిజెపికి ప్రతి ఒక్కరు ఓటు వేయాలని బిజెపితోనే బడుగు బలహీన వర్గాలు, రైతులు, గిరిజన, దళితులు, కార్మిక కర్షకులు అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు మారం రవికుమార్, కడుదుల నిరంజన్ రెడ్డి,మండల నాయకులు బరనేని రామారావు, భువనగిరి శ్రీనివాస్, రాజు, రవి,ఎల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద విద్యాసంస్థల వార్షికోత్సవం

కాకినాడ, ఫిబ్రవరి 17 (యదార్థవాది) : జగ్గంపేట పట్టణంలో వివేకానంద విద్యా సంస్థల 15 వ వార్షికోత్సవ వేడుక విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతోను, క్లాసికల్ వెస్ట్రన్ ప్రదర్శనలతోను, పలు నాటికలతోను, దేశభక్తిని పెంపొందించే ప్రదర్శనలతోను, సృజనాత్మకత ఉట్టిపడేలా ప్రదర్శించి వీక్షకులను అలరించారు. కళాశాల 15వ వార్షికోత్సవ వేడుక ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండంట్ ఒమ్మి రఘురామ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఈ.చంద్రనాయుడు, జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి పాల్గొన్నారు.తల్లిదండ్రులు చేతుల మీదుగా విద్యాలయంలో ఉన్న పలు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు, పలు క్రీడలలో ప్రతిభ కనపరిచిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆదరణతో వివేకానంద విద్యాసంస్థ 15సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలియజేసారు. విలువలతో కూడిన విద్య అందించడం, విద్యార్థుల సమగ్రాభివృద్ధి సాధించడం సంస్థ లక్ష్యం అన్నారు. భవిష్యత్తులో తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలన్నారు. ముఖ్యఅతిథి డా.ఈ చంద్రనాయుడు మాట్లాడుతూ ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి ఒమ్మి రఘురామ్ అని, మా డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీక చైర్మన్ గా ఉన్న రఘురామ్ కళాశాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. మేము ఒకటి, రెండు డిగ్రీలు పూర్తి చేసి ఉద్యాగులు చేస్తుంటే, రఘురామ్ చదువులో 22 డిగ్రీలు పూర్తిచేసి, మరో రెండు డిగ్రీలు చదవడం చాలా గొప్ప విషయం అని, ఇలా చదవడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చదువు పట్ల ఇంత జిజ్ఞాస ఉన్న రఘురామ్, వివేకానంద స్కూల్లో మీ పిల్లలు చదవడం మీ పిల్లల అదృష్టం అని అన్నారు. పిల్లలు చదువుతో పాటు ఉన్నత విలువలు పెంపొందించు కోవాలని, ఆ విలువలు వివేకానంద విద్యాసంస్థ ద్వారా సాధ్యం అన్నారు. రఘురామ్ ఎప్పుడు సమాజం బాగుండాలని తపన పడే వ్యక్తి అని ఖచ్చితంగా ఈ విద్యాసంస్థ సమాజానికి భావి భారత పౌరులను అందిస్తుంది అన్నారు. ఈ వేడుకలలో గత సంవత్సరం పదవ తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు రఘురామ్ తండ్రి స్వర్గీయ ఒమ్మి నూకరాజు పేరున వారి జ్ఞాపకార్థం నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యులు..

జమాల్ ఖాన్ కు ఘన సన్మానం

చింతూరు, ఫిబ్రవరి 17 (యదార్థవాది) : తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ మండలం గాదాల గ్రామంలో గత మూడు నెలల నుండి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం నిమ్మలగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రతినెల మూడవ వారం గాదాల గ్రామంలో మూడు రోజుల పాటు ఆయుర్వేద వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఎన్నో వేలమంది దీర్ఘకాలిక రోగులు ఈ శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకొని ఆయుర్వేద మందులు తీసుకొని వారి రోగాలను నయం చేసుకుంటున్న నేపద్యంలో గురువారం గాదాల గ్రామంలో వీరభద్ర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా సంబరాలు నిర్వహించే క్రమంలో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ సేవలను గుర్తించి గ్రామ పెద్దలు గ్రామస్తులు ఆయనను సాదరంగా ఆలయంలోని ఆహ్వానించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రం నుండి ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ తూర్పుగోదావరి జిల్లా గాదాల గ్రామంలో ఏర్పాటు చేసి రోగులకు ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేస్తూ మొండి రోగాలను సైతం నయం చేసే మందులను అందజేస్తూ ఎంతో గొప్ప కార్యక్రమాన్ని తమ గ్రామంలో ఏర్పాటు చేసినందుకుగాను జమాల్ ఖాన్ ను వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రజలతో జమాల్ ఖాన్ మాట్లాడుతూ అన్నింటికి మించిన దానం అన్నదానమేనని అన్నార్తులకు రోగులకు అన్నదానం చేసే మహాభాగ్యం కలిగించిన అల్లాకు తాను కృతజ్ఞతలు తెలుపుతూ రోగులను నయం చేసే వరాన్ని ప్రసాదించిన అల్లా దైవం నాకు అనుగ్రహించిందన్నారు. రోగులకు సేవ చేసే భాగ్యం పూర్వ జన్మ సుకృతమైనవని. కుల మత లింగ భేదం లేకుండా అందరూ కలిసి మనుషులుగా జీవించాలని కోరారు. కల్మషాలను వీడి కలిసి జీవించిన నాడే మనలో ఉండే అహం అనే పెద్ద వ్యాధి నుండి కాపాడబడతామన్నారు. పేదల పట్ల కరుణ కలిగి ఉండాలని,సేవా గుణాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రసాదు. ముస్లిం సంఘ నాయకులు సుభాని. గ్రామ పెద్దలు సుధాకర్. తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్, ఫిబ్రవరి 17 (యదార్థవాది) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ కార్పొరేటర్ పుల్లకండ్ల హేమలత ఆధ్వర్యంలో ఈస్ట్ హనుమాన్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగింది. తదుపరి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భారీ ఎత్తున కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులకండ్ల జంగారెడ్డి కొత్త రవి గౌడ్ మిట్టపల్లి సురేందర్ రెడ్డి స్థానిక డివిజన్ అధ్యక్షులు తిరునగరి ప్రమోద్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డం నరేంద్ర కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు దొంతి రమేష్ కుమార్, మనోజ్ కుమార్, కోయడ నరసింహా, గాంధీ, విద్యానగర్ కాలనీ ప్రెసిడెంట్ భూలక్ష్మి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్, బాల్ రెడ్డి, మోహన్, తిరుపతి రెడ్డి, సరస్వతి నగర్ కాలనీ ప్రెసిడెంట్ సత్యం రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేతలపై తప్పుడు కేసులు

బిజెపి మండల అధ్యక్షుల హెచ్చరిక

చింతూరు, ఫిబ్రవరి 17 (యదార్థవాది) గిరిజన మహిళ చిచ్చడి రాములమ్మకు జరిగిన అన్యాయనికి మద్దతుగా బిజెపి నాయకులు కరమ్ దారయ్య పాయమ్ వెంకయ్య మౌన దీక్షకు మద్దతు తెలపడంతో కూనవరం పోలీస్ స్టేషన్ లో అక్రమ కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదు అని నాలుగు మండలాల బీజేపీ అధ్యక్షులు డి వి ఎస్ రమణ రెడ్డి, మోదుగు పెరమయ్య,ముత్యాల రాంబాబు ఒక ప్రకటనలో ఖండించారు.ప్రజా క్షేత్రంలో ప్రజల పక్షాన పోరాడితే బిజెపి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఆదివాసీ మహిళలకు జరిగిన అన్యాయంపై పోరాడిన నాయకులపై ఇటువంటి కేసులు పెడతారని ప్రశ్నించారు.అక్రమ కేసులు పెట్టడము మానుకొక పొతె ప్రజా పోరాటల ద్వారా సమాధానం చెప్తామని హెచ్చరించారు.

మహా భోగ్ బండారోను ప్రారంభించిన కార్తీక్ రెడ్డి

మహాడీషరీఫ్, ఫిబ్రవరి 17 (యదార్థవాది) సంతు శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ మహాభోగ్ బండారో కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసి బండారోను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర యువ నాయకులు పట్లోళ్ల కార్తిక్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపాలిటీ,సబితా ఇంద్రారెడ్డి కాలనీలో జగదాంబ మేరమ్మ యాడి సద్గురు సంతు శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహా భోగ్ బండారో ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.ఈ సందర్భముగా బంజారాసోదరులు సాంప్రదాయ పరంగా నృత్యాలు చేస్తూ,బాణసంచా కాలుస్తూ దారిపొడవునా ర్యాలీతో యువ నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి మాజీ సర్పంచ్, రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు, ప్రస్తుత జల్పల్లి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి,స్థానిక కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ,పల్లపు శంకర్, బంజారా పెద్ద భోగు మహారాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్,యంజాల జనార్దన్, యువ నాయకులు యంజాల అర్జున్, బీసీ సెల్ అధ్యక్షులు ఉస్కెమూరి నిరంజన్ నేత,16 వార్డ్ అధ్యక్షులు పోలేమోని నాగేష్, సీనియర్ నాయకులు సూరెడ్డి సత్తిరెడ్డి, దూడల సుధాకర్ గౌడ్,ఉప్మేమూరి బాలకృష్ణ ,కాలనీ అధ్యక్షులు పి. చంద్రం చారి,ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్,వెంకటేష్ నాయక్,మోహన్ నాయక్ గంగూ నాయక్, సబితా ఇంద్రారెడ్డి కాలనీవాసులు ,బంజారా సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

విద్యార్థి ఎన్నికల పరిశీలకుడిగా దాసరి

కూకట్ పల్లి, ఫిబ్రవరి 17 (యదార్థవాది) : హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ విద్యార్థి ఎన్నికల పరిశీలకుడిగా ఎన్ఎస్ యూఐ జాతీయ కో ఆర్డినేటర్ దాసరి అజయ్ కుమార్ శుక్రవారం నియమితులయ్యారు. ఎన్.ఎస్.యు.ఐ జాతీయ కోఆర్డినేటర్ దాసరి రాజు యూనివర్సిటీలో జరుగుతున్న ఎన్నికలకు పరిశీలకుడిగా అజయ్ ను నియమిస్తున్నట్టు ప్రకటించారు. అనంతరం అజయ్ కుమార్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు, నాపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్రియాశీలకంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. పదవి రావడానికి సహకరించిన ఎన్ఎస్ యుఐ నాయకులకు, కాంగ్రెస్ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

బోడుప్పల్ కాంగ్రెస్ లోకి చేరికలు

13వ డివిజన్ ఇంచార్జి గా చిన్నం గణేష్..!

బోడుప్పల్, ఫిబ్రవరి 17 (యదార్థవాది) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ లో దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ టూ కాలనీ ప్రధాన కార్యదర్శి చిన్నం గణేష్, తో పాటు మరో ఇరవై మంది తో కాంగ్రెస్ పార్టీ లోకి బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో చేరారు.ఈ సందర్భంగా చిన్నం గణేష్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ పేదలకు ఇల్లు నిర్మిస్తామని మాటలతో అధికారంలో వచ్చిఇప్పటివరకు ఒకఇల్లు కేటాయించకుండా పేద ప్రజలను మోసం చేసింది. రోజురోజుకీ తినడానికి తిండి లేకుండా చేస్తున్న పార్టీని తగిన బుద్ధి చెప్పాలని వచ్చే ఎలక్షన్లో, రేవంత్ రెడ్డి,ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, 13వ డివిజన్లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని తెలిపారు.

గురుకులంలో.. ఎమ్మెల్సీ ప్రచార కరపత్రం ఆవిష్కరణ

ఘట్ కేసర్, ఫిబ్రవరి 17 (యదార్థవాది) హైదరాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ ఎ.వినయ్ బాబుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ, అధ్యాపక సంఘం విజ్ఞప్తి చేసింది. వినయ్ బాబును గెలిపిస్తే గురుకుల డిగ్రీ కళాశాల సమస్యలు తప్పకుండా పరిష్కారం అవుతాయని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి వినయ్ బాబు నిరాడంబరుడు, నిజాయితీపరుడు అని, అధ్యాపకుల సంక్షేమం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ వినయ్ బాబుకు మద్దతుగా ఘట్ కేసర్ మండలంలోని సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల అధ్యాపక సిబ్బందితో కలిసి ప్రచార కరపత్రాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హేమమాలిని వైస్ ప్రిన్సిపల్ మంజుల అధ్యాపక సిబ్బంది విజయలక్ష్మి రేఖ నీరజ వరలక్ష్మి విజయ జ్యోతి సౌజన్య పద్మమ్మ పద్మావతి ఉజ్జల లలిత జ్యోతి, శ్రీలత యామిని తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

మదనాపురం, ఫిబ్రవరి 17 (యదార్థవాది) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో శుక్రవారం కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రితో పాటు నిరుపేదలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి మాట్లాడారు.ప్రజల సంక్షేమం కోసం సిఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి దేశం మెచ్చే విధంగా కృషి చేశారన్నారు.ప్రజల ఆశీర్వాదలు సిఎంపైఉంటే పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధ్యపడుతుందని వారు ఆకాంక్షించారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రావణ్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి,కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,సర్పంచ్ రామ్ నారాయణ, సీనియర్ నాయకులు నాగన్న యాదవ్, ఆవుల బాలకృష్ణ, తిరుపతయ్య, కురుమూర్తి, వాసిరెడ్డి, మనోజ్ కుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

పంచాయతీ సిబ్బంది ఇబ్బందులపై ఎంపీడీవోకు వినతి పత్రం

అడ్డగూడూర్, ఫిబ్రవరి 17 (యదార్థవాది) అడ్డగూడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అడ్డగూడూరు మండలంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది లందరూ ఎంపీడీవో చంద్రమౌళికి తమ డిమాండ్లు పరిష్కరించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమకు ఇచ్చే 8500 జీత భత్యాలు మా కుటుంబం,పిల్లల అవసరాల నిమిత్తం ఏమాత్రం సరిపోవడం లేదని, మాకు తక్షణమే 21000లను జీతాలుగా పెంచాలని,గ్రామపంచాయతీప్రతిసిబ్బందికి గ్రామపంచాయతీ నిధుల నుండి 10 లక్షల జీవిత బీమా కట్టించాలన్నారు. అందర్నీ పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతి కార్మికునికి హెల్త్ కార్డు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

దేశం కేసీఆర్.. నాయకత్వాన్ని కోరుకుంటుంది

బాలాపూర్, ఫిబ్రవరి 17 (యదార్థవాది) భారత దేశం తెలంగాణ సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుందని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ ఎస్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ కార్పోరేషన్ బీఆర్ఎస్ కార్యాలయంలో కార్పొరేటర్లు, నాయకులు, మహిళా నాయకురాళ్ళతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని, బడుగు బలహీన వర్గాల కు సంక్షేమ ఫలాలు అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న మహానేత అని కొనియాడారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశమంతటా అందాలని కృషిచేస్తున్నారని అన్నారు. ఉద్యమంలో తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన హామీలు నెరవేర్చారని తెలిపారు. ఈ జన్మదిన వేడుకలలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడ్డగూడూరులో.. కేసిఆర్ జన్మదిన వేడుకలు

అడ్డగూడూర్, ఫిబ్రవరి 17 (యదార్థవాది) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను అడ్డగూడూర్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. తదనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసి శ్రీరాముల జ్యోతి అయోధ్యలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ రాష్ట్ర సాధకుడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రానున్న రోజుల్లో కూడా దేశ ప్రజలంతా కేసిఆర్ వెంటే నడిచే సమయం ఆసన్నమైందని రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగిన బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని, నియోజకవర్గ ప్రజలు కూడా ఎన్నికల సమయంలో వచ్చి మాయ మాటలు చెప్పే నాయకులు మాటలు నమ్మకూడదని అనునిత్యం నియోజకవర్గంలో ఉంటూ పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ వెంటే మనమంతా నడువాలని నియోజకవర్గ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ పూలపెల్లి జనార్దన్ రెడ్డి,స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణిదుర్గయ్య, పట్టణశాఖ అధ్యక్షులు నాగులపెల్లి దేవగిరి, బిఆర్ఎస్ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు పరమేష్,బిఆర్ఎస్వీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్,,బిసి సెల్ మండల అధ్యక్షులు కడారి, సైదులు,సర్పంచ్ కమ్మంపాటి పరమేష్, బిఆర్ఎస్ మండల నాయకులు బాలెంల విద్యాసాగర్,తాళ్ళపల్లి క్రిష్ణ, గూడెపు పరమేష్,బాలెంల అయోధ్య,శీలం ధావిద్,తాడోజు లక్ష్మణాచారి మేకల ప్రవీణ్,కత్తుల నరేష్,చెరుకు థామస్ బాలెంల జనార్దన్ బాలెంల పాండు గూడెపు వెంకన్న బాలెంల బాబు,చిన్నప్ప,మర్రి సత్తయ్య పోలేపాక అబ్బులు బాలెంల పరుశరాములు, బాల్లెంల నరేందర్ భరత్,గూడెపు సోమయ్య ప్రసాద్,బుచ్చిరెడ్డి,బాలెంల మల్లయ్య అలువాల శంకర్,ప్రభు నవీన్, జక్కుల యాదగిరి,డప్పు మల్లేష్,బాలెంల మధు, జక్కుల యాదగిరి, బాలెంల మల్లయ్య నరేందర్ గ్రామ శాఖ కోటమర్తి,, దాసరి వీరలక్ష్మీ,గుత్తా వినోదా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి గుణపాఠం నేర్పించాలి

మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి

పెబ్బేరు, ఫిబ్రవరి 17 (యదార్థవాది) వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్‌సేహాత్ జోడో పాదయాత్ర శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులో నిర్వహించారు.ఆయన వెంట పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంఛార్జీలు చెరుకు సుధాకర్, నిరంజన్, ఆర్జిపిఎస్ తెలంగాణ ఇంచార్జి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.ఇంటింటికి తిరిగి గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన సంక్షేమ కార్యక్రమాలు తెలియజేశారు. సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో జెండా ఎగురవేసి కార్నల్ మీటింగ్ నిర్వహించారు.తదనంతరం పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.అన్ని వర్గాల ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేశార న్నారు. రైతులకు రుణమాఫీ చేయక పోవడంతో పాటు అప్రకటిత విద్యుత్ కోతలతో రైతుల పంటలు ఎండిపోతున్నా సీఎం కేసీఆర్‌కు చీమకు ట్టినట్లుగా కూడా లేదని విమర్శించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్, నిరంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మోడీ, కేసీఆర్ పాలనపై వ్యతిరేకత వచ్చిందని, మోడీ విశ్వగురువు, కేసీఆర్ దేశగురువు అయ్యారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,జిల్లా యూత్ ప్రెసిడెంట్ గంధం రంజిత్ కుమార్,కౌన్సిలర్లు పార్వతి మహేందర్,సువర్ణ వెంకట్రాములు,ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో కేసీఆర్ జన్మదిన వేడుకలు

పెబ్బేరు, ఫిబ్రవరి 17 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర సాధకుడు భవిష్యత్ తెలంగాణ దీక్షిత్ కేసీఆర్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందని పెబ్బేరు మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు అన్నారు.పెబ్బేరు మున్సిపాలిటీలో కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించారు.సీఎం కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని దేవుణ్ణి కోరుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్,పండ్లు అందజేశారు.ఆసుపత్రి ప్రాంగణంలో చెట్లు నాటారు. కౌన్సిలర్ అక్కమ్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించి సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమే మన బతుకులకు మోక్షమని ఊరూర కదిలించి ఉద్యమాన్ని ఉరికించి రాజీ లేని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టిన కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఉద్యమ కాలంలో తెలంగాణ రాష్ట్రం వచ్చి తీరుతుందని రణం నుండి తప్పుకుంటే రాళ్లు ఇసిరి కొట్టమని ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రజలను కదిలించిన నిజమైన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ,వైస్ చైర్మన్ కర్రెస్వామి,పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి, గోపిబాబు,కో ఆప్షన్ సభ్యులు ఎండి. మునాక్,మజీద్,నాయకులు ఎద్దుల సాయినాథ్, మేకల ఎల్లయ్య,సంతోష్, మహేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమ వారధి కెసిఆర్

సంగారెడ్డి, ఫిబ్రవరి 17 (యదార్థవాది) దేశ ప్రగతి బి ఆర్ ఎస్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారానే సాధ్యామవుతుందాని సంగారెడ్డి నియోజక వర్గ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నగేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం ఆత్మకూర్ నగేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనశ్శీశ్ఘా నిర్వహించారు. సంగారెడ్డి నియోజక వర్గంలో ఉదయంనుంచే అన్ని ప్రార్థన మందిరాల్లో పూజలతో చేశారు. ఆత్మకూర్ నాగేష్ క్యాంప్ ఆఫీస్ వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి దాదాపు 130 మంది రక్త దానం చేసినారు, అనంతరం కేక్ కట్ చేసి యువత పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. క్యాంప్ ఆఫీస్ వద్ద దాదాపు 500 మందికి అన్నదాన చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆత్మకూర్ నాగేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు జరుపు కోవడం ఎంతో సంతోషకరమని అన్నారు.వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషింస్తరని అన్నారు.కేసీఆర్ ప్రధాన మంత్రి కావాలనీ రాష్ట్ర ప్రజల ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంకా కొండాపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు విట్టల్, గోవర్ధన్ రెడ్డి పట్టణ నాయకులు కొరమని కృష్ణ,తిరుపతి రెడ్డి, సదాశివపేట మండల నాయకులు విజయ్ భాస్కర్, అబ్దుల్ నబి,అహ్మద్, నర్సింలు బక్కప్ప, అనిల్, దేవిసింగ్ మొదలైన వారు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి

టిపిసిసి ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్

తాండూరు, ఫిబ్రవరి 17 (యదార్థవాది) కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు ప్రతిగ్రామంలో ఇప్పటికీ దర్శనమిస్తున్నాయని టిపిసిసి ఉపాధ్యక్షులు యం.రమేష్ మహారాజ్ వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని మంతటి పాండయ్య ఫంక్షన్ హాల్లో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు ఎం.రమేష్ మహారాజ్ మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలో స్వర్గీయ మాజీ మంత్రి మాణిక్ రావ్ మహారాజ్, స్వర్గీయ మాజీ మంత్రి చందు మహారాజ్ ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా ఉన్నప్పుడే ప్రాజెక్టులు నిర్మించారని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం అంటుపల్లి ప్రాజెక్టు, కోట్పల్లి ప్రాజెక్ట్ నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామన్న ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు ఎన్నికల ముందు చెప్పిన మాట నిలబెట్టుకోలేరని, అదేవిధంగా ఇంటికో ఉద్యోగం అని చెప్పి, గ్రామానికి ఉద్యోగం సైతం ఇవ్వలేదని మండిపడ్డారు. రైతు రుణమాఫీ చేయడంలో విఫలమయ్యారన్నారు. మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తెలంగాణను బంగారు తెలంగాణ చేస్తారంటున్నారు. బెల్టు షాపులతో తాగుబోతుల తెలంగాణగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాలలోని ఇంటింటికి పర్యటించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు క్షుణ్ణంగా తెలియజేయాలని కార్యకర్తలతో కోరారు. వచ్చే శాసనసభ ఎన్నికలలో రమేష్ మహారాజ్ బరిలో ఉంటారని, ప్రజలు భారీ ఎత్తున గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, జడ్పిటిసి ధారాసింగ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సంఘం నాయకులు ఉత్తం చంద్, కాంగ్రెస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షులు రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, నర్సింలు సార్, యాలాల మండల సంఘం నర్సిరెడ్డి, బషీరాబాద్ మండల యువ నాయకులు నర్సింలు గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గునుకుల మృతి బాధాకరం

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాళులు

అనంతగిరి, ఫిబ్రవరి 17 (యదార్థవాది) మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గునుకుల వెంకటరెడ్డి మృతి బాధాకరమని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీలు చుండూరు వెంకటేశ్వర్లు, చింత కవిత రాధారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్,నర్సిరెడ్డి అప్జల్, నారాయణరెడ్డి, తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాలూరులో ఆరోగ్య తనిఖీలు

విజయనగరం, ఫిబ్రవరి 17 (యదార్థవాది) సాలూరు మండలంలోని శివరాంపురం గ్రామంలో సర్పంచ్ జరజాపు మోహన్ ఆధ్వర్యంలో ఉచిత ఎముకల వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విజయనగరం పార్వతీపురం మన్యం జిల్లాల్లో ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు రామ్మూర్తి తన సిబ్బందితో గ్రామానికి విచ్చేయగా 500 మందికి పైగా రోగులు వైద్య పరీక్షలకు జరిపించుకున్నారు. గతంలో ఎముక సంబంధ వ్యాధులతో బాధపడుతూ చికిత్స పొందిన వారి సైతం డాక్టర్ని కలిసి తమ సమస్యను వివరించారు. వారందరికీ వైద్య పరీక్షలు జరిపిన అనంతరం తగిన సలహాలు సూచనలు ఇస్తూ కొంతమందికి వారి సమస్యను బట్టి మందులను ఉచితంగా అందజేశారు. కాగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ జరజాపు మోహన్ తన తండ్రి జరజాపు పెద్ద అప్పలస్వామి పేరు మీదగా జరిపించగా వైద్యులు రామ్మూర్తి ప్రారంభించారు. పై కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యాసన స్థాయి పరిశీలన

విజయ నగరం, ఫిబ్రవరి 17 (యదార్థవాది) పాఠశాల విద్యార్థుల అభ్యాసన స్థాయిని బొండపల్లి మండల ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్ పరిశీలించారు. శుక్రవారం బోండాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మండల ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్ సందర్శించారు. ముందుగా మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం తరగతికి వెళ్లి కొద్దిసేపు పాఠ్యాంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేదవతి తదితరులు పాల్గొన్నారు.

మల్కాజ్గిరిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

గౌతమ్ నగర్, ఫిబ్రవరి 17 (యదార్థవాది) ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా శుక్రవారం ఆనంద్ బాగ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్,సునీత రాము యాదవ్,మీనా ఉపేందర్రెడ్డి, శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకులు జి ఎన్ వి సతీష్ కుమార్, గుండా నిరంజన్, ఉపేందర్రెడ్డి, ఆమెనుద్దీన్, సంతోష్ రాందాస్,మోహన్ రెడ్డి,సత్తయ్య, పివి సత్యనారాయణ, నర్సింగ్ రావు, సూరి, సందీప్ గౌడ్, కన్నా, తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల పుస్తకం ఆవిష్కరణ

మాచర్ల, ఫిబ్రవరి 17 (యదార్థవాది) నియోజకవర్గం సమగ్ర సమాచారం తెలిపే మాచర్ల నియోజకవర్గం పుస్తకాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎడిటర్ బ్రహ్మనాయుడు బృందం ఎంతో శ్రమించి సుదీర్ఘకాలం ఎన్నో విషయాలను అధ్యయనం చేసి నియోజకవర్గ చరిత్రను తెలిపే మంచి పుస్తకాన్ని ముద్రించారని రామకృష్ణారెడ్డి వారిని అభినందించారు. నియోజకవర్గంలోని సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య, పర్యాటక విషయాల సమగ్ర రూపమే ఈ మంచి పుస్తకం అని వైసిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచనకు ఎంతో ప్రయాసపడిన బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కోటేశ్వరాచారి, చంద్రశేఖర్, రాజేష్, అనిల్, సాయి, అన్వర్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.